
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక








సంపుటి : 1 సంచిక : 303 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 19 సెప్టెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 303 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 19 September 2024 PAGES : 8 PRICE : 5/-


## జమ్మూకశ్మీర్‌లో పదేళ్ల తర్వాత అసెంబ్లీ ఎన్నికలు

- కొనసాగుతున్న తొలి విడత పోలింగ్
- జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో మొత్తం 90 స్థానాలు
- నేడు తొలి విడతలో 24 స్థానాలకు పోలింగ్
- మధ్యాహ్నం ఒంటిగంట వరకు 41.17 శాతం పోలింగ్



## జమిలీ ఎన్నికల దిశగా అడుగులు

- 'వన్ నేషన్... వన్ ఎలక్షన్' ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం!
- కేంద్ర కేబినెట్ ముందుకు రామ్‌నాథ్ కోవింగ్ కమిటీ సిఫార్సులు
- కేబినెట్ ఆమోదం తెలిపినట్టు చెబుతున్న కేంద్ర ప్రభుత్వ వర్గాలు
- త్వరలోనే బిల్లు పార్లమెంట్ ముందుకు వెళ్లే అవకాశం
- లోక్‌సభ ఎన్నికలు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతాయి
- ఆ తర్వాత 100 రోజుల్లోగా నగర, పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలనేది ప్రతిపాదనగా ఉంది




# అక్టోబరు 1 నుంచి కొత్త పాలసీ



- కొత్త మద్యం విధానానికి ఆమోదం
- అందుబాటులోకి నాణ్యమైన బ్రాండ్లు, సగటు మద్యం ధర రూ.99గా నిర్ణయం
- భోగాపురం విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు పేరు
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ క్యాబినెట్ భేటీ
- సమావేశం వివరాలను మీడియాకు తెలిపిన మంత్రి పార్థసారథి
- వాలంటీర్ల కాలపరిమితి గతేడాదే ముగిసిందని వెల్లడి
- కానీ జగన్ వాలంటీర్ల సర్వీస్ ను పొడిగించలేదని ఆరోపణ

**విజయవాడ**

సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఏపీ క్యాబినెట్ భేటీ ముగిసింది. క్యాబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాలు, చర్చించిన అంశాలు, ఆమోదం తెలిపిన అంశాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియా సమావేశం ద్వారా వెల్లడించారు. వాలంటీర్, సచివాలయ వ్యవస్థలను ప్రభుత్వ శాఖలతో సమీకృతం చేస్తూ ఒక సమగ్ర నివేదిక ఇవ్వాలని మంత్రిమండలి సమావేశంలో ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 2.63 లక్షల మంది వాలంటీర్లు ఉన్నారని, వారిలో 1.07 లక్షల మంది రాజీనామా చేశారని పార్థసారథి వివరించారు. పాలన అంతా వాలంటీర్ల మీదే నడుస్తోంది అన్నట్టుగా - మిగతా3లో



## వైసీపీకి బాలినేని రాజీనామా

- రాజకీయాలు వేరు, బంధుత్వాలు వేరు
- జగన్ నిర్ణయాలు సరిగా లేనప్పుడు వ్యతిరేకించినట్లు చెప్పారు
- రాజకీయాల్లో భాష గౌరవంగా, హుందాతనంగా ఉండాలి
- రాజకీయాల్లో విలువలు కాపాడాల్సిన బాధ్యత నాయకులదే
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో బాలినేని శ్రీనివాస రెడ్డి గురువారం సమావేశం

**అమరావతి**

వైసీపీకి మరో షాక్ తగిలింది. ఆ పార్టీ ముఖ్యనేత బాలినేని శ్రీనివాస రెడ్డి పార్టీని వీడారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. అధినేత వైఎస్ జగన్‌కు రాజీనామా లేఖ మెయిల్ చేశారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమయం నుంచి పార్టీ తీరుపై బాలినేని అసంతృప్తితో ఉన్నారు. ఇటీవల అధినేత జగన్ మోహన్ రెడ్డితో సమావేశం అయ్యారు. ఆ భేటీ తర్వాత కూడా అసంతృప్తితో ఉన్నారు. - మిగతా3లో

## వాస్తవాలు మాట్లాడితే ఉగ్రవాది అంటారా?



- ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ.
- రాహుల్ గాంధీపై వ్యాఖ్యలకు నిరసన...
- కాంగ్రెస్ నేతల ఆందోళనలు
- వన్ టౌన్ గాంధీ విగ్రహం దగ్గర ఏపీసీసీ భారీ నిరసన
- నిరసనలో పాల్గొన్న పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి
- రాహుల్ గాంధీ పై అనుచిత వాఖ్యలు చేసిన బీజేపీ క్షమాపణ చెప్పాలని డిమాండ్
- "ఈ దేశంలో ఎవరు తీవ్రవాదులు? ఏది తీవ్రవాదం?
- ఈ దేశంలో అట్టడుగు వర్గాల వాళ్ళు 90 శాతం మంది ఉన్నారు

**విజయవాడ**

రాహుల్ గాంధీ పార్లమెంట్ ప్రతిపక్ష నేత అని, అలాంటి వ్యక్తిని చంపాలని బీజేపీ నాయకులు కామెంట్స్ చేస్తుంటే ఆ పార్టీ అధిష్ఠానం అస్సలు స్పందించడం లేదని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. బీజేపీ నేతలు ఇంత దారుణంగా కామెంట్స్ చేస్తున్నా మోదీ, షా లు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా వారి డైరెక్షన్ లోనే జరుగుతుందని షర్మిల అన్నారు. ఈ దుర్మార్గాన్ని - మిగతా3లో



## హీరోయిన్ జెత్వానీ కేసులో లోతైన విచారణ జరగాల్సి ఉంది

- జెత్వానీ కేసులో ప్రాథమిక విచారణ పూర్తయిందన్న డీజీపీ
- ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని వ్యాఖ్య
- ధైర్యంగా పని చేసేలా పోలీసులను సంసిద్ధం చేస్తున్నామన్న డీజీపీ
- మహిళలపై నేరాల అరకట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ
- అని జిల్లాల్లో సైబర్ పోలీసు స్టేషన్లు : డీజీపీ ద్వారకా తిరుమల రావు

## చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు షూటింగ్‌లకు రానని చెప్పా..

- పవన్ ఆసక్తికర వ్యాఖ్యలు
- చంద్రబాబుకు అపారమైన అనుభవం ఉంది
- ప్రతిపక్షంలో ఉన్నా కూడా ఏనాడూ ఆయన కళ్లలో భయం కనిపించలేదు
- "సమష్టి కృషితో లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించాం
- మొదటి నుంచి 160 స్థానాలు గెలవాలని చంద్రబాబు చెబుతూనే ఉన్నారు.



**అమరావతి**

సీఎం చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి జైల్లో ఉంచినప్పుడు షూటింగ్‌లకు వెళ్లలేదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. ఢిల్లీలో నిర్వహించిన ఎన్డీయే శాసనసభా పక్ష సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడారు. చంద్రబాబుకు అపారమైన అనుభవం ఉందని.. ప్రతిపక్షంలో ఉన్నా కూడా ఏనాడూ ఆయన కళ్లలో భయం కనిపించలేదని అన్నారు. "సమష్టి కృషితో లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించాం. మొదటి నుంచి 160 స్థానాలు గెలవాలని చంద్రబాబు చెబుతూనే ఉన్నారు. చంద్రబాబులో భయం లేదు. అపారమైన అనుభవం ఉంది. బాబు తన జీవితంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. మాజీ సీఎం జగన్, వైసీపీ నేతలు.. చంద్రబాబు కుటుంబ సభ్యుల్ని అవమాన పరిచారు. కేబినెట్లో తీసుకున్న నిర్ణయాలకు - మిగతా3లో



## వరదల్లో సర్వం... కోల్పోయాం ఆదుకోండి..

31వ రోజు మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్ కు విన్నపాల వెల్లువ..

ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని మంత్రి భరోసా

# వైసీపీకి బాలినేని రాజీనామా

-మొదటిపేజీ తరువాయి

వైసీపీని వీడాలని నిర్ణయం తీసుకున్నారు. జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో బాలినేని శ్రీనివాస రెడ్డి రేపు (గురువారం)సమావేశం అవుతున్నారు. ఆ భేటీ తర్వాత జనసేన పార్టీలో చేరికపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. రాజీనామా లేఖలో ఆయన కీలక విషయాలను ప్రస్తావించారు. రాజకీయాలు వేరు, బంధుత్వాలు వేరన్నారు. జగన్ నిర్ణయాలు సరిగా లేనప్పుడు వ్యతిరేకించినట్లు చెప్పారు. రాజకీయాల్లో భాష గౌరవంగా, హుందాతనంగా ఉండాలన్నారు. రాజకీయాల్లో విలువలు కాపాడాల్సిన బాధ్యత నాయకులదే అని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా ఎవరు వచ్చినా సాయం చేసినట్లు బాలినేని తెలిపారు. విలువలు నమ్ముకుని ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచా.. రెండుసార్లు మంత్రిగా పనిచేశానని బాలినేని లేఖలో ప్రస్తావించారు. ఇప్పుడు కొన్ని కారణాలతో వైసీపీ వీడుతున్నట్లు తెలిపారు.

**జగన్‌తో సాన్నిహిత్యం**



వైసీపీ అధినేత జగన్‌తో బాలినేని శ్రీనివాస రెడ్డికి సాన్నిహిత్యం ఉంది. వైసీపీ ముఖ్యనేత వైవీ సుబ్బారెడ్డి సోదరిని బాలినేని వివాహం చేసుకున్నారు. దివంగత వైఎస్ఆర్, జగన్ మోహన్ రెడ్డికి బాలినేని బంధువు కూడా అవుతారు. ఒంగోలు అసెంబ్లీ నుంచి బాలినేని 1999, 2004, 2009, 2012లో నాలుగుసార్లు పోటీ చేసి గెలుపొందారు. 2012లో బాలినేని శ్రీనివాస రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి, వైసీపీలో చేరారు. 2014లో వైసీపీ నుంచి పోటీ చేసి దామచర్ల జనార్ధన రావు చేతిలో ఓడిపోయారు. 2019లో మాత్రం టీడీపీకి అభ్యర్థి జనార్ధన రావును ఓడించారు.

**మంత్రి పదవి.. ఆ వెంటనే**

2019లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడింది. ఆ వెంటనే బాలినేని శ్రీనివాస రెడ్డికి మంత్రి పదవి దక్కింది. రెండేళ్లు అటవీ, పర్యావరణ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిగా పనిచేశారు. 2023లో మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ సమయంలో బాలినేని మంత్రి పదవి పోయింది. అప్పటి నుంచి పార్టీతో అంటీముట్టనట్టుగానే వ్యవహరిస్తున్నారు. బాహాటంగానే విమర్శలు చేశారు. బాలినేనితో వైసీపీ పెద్దలు పలుమార్లు చర్చలు జరిపారు. అయినప్పటికీ నో యూజ్. చివరికి పార్టీని వీడారు. వాస్తవానికి గత ఎన్నికల సమయంలోనే బాలినేని పార్టీ వీడతారనే ప్రచారం జరిగింది.

# వాస్తవాలు మాట్లాడితే ఉగ్రవాది అంటారా?

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని.. వారి ద్వేష పూరిత మాటలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వన్ టౌన్ గాంధీ విగ్రహం దగ్గర ఏపీసీసీ ఆధ్వర్యంలో వైఎస్ షర్మిల భారీ నిరసన చేశారు. ఆ నిరసనలో పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి పాల్గొన్నారు. రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు."ఈ దేశంలో ఎవరు తీవ్రవాదులు? ఏది తీవ్రవాదం? ఈ దేశంలో అట్టడుగు వర్గాల వాళ్ళు 90 శాతం మంది ఉన్నారు. వాళ్లకు అభివృద్ధి లో వాటా లేదు అని చెప్పడం అని తీవ్రవాదమా? అందరికీ సమాన అవకాశాలు ఉండాలి అని చెప్పడం తీవ్రవాదమా? ఏది తీవ్రవాదమో బీజేపీ సమాధానం చెప్పాలి. ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ. త్యాగాలు చేసింది కాంగ్రెస్ పార్టీ. అన్ని కులాలను, మతాలను సమానంగా చూసింది కాంగ్రెస్ పార్టీ. ప్రజల హక్కుల కోసం పోరాటం చేసేది కాంగ్రెస్ పార్టీ. అన్ని మతాలకు, కులాలను సమానంగా చూసింది కాంగ్రెస్ పార్టీ. ఇలాంటి కాంగ్రెస్ పార్టీ గురించి నీచంగా బీజేపీ మాట్లాడుతుంది. రాహుల్ గాంధీని తీవ్రవాది అంటున్నారు. రాహుల్ అమ్మమ్మ, నాన్న ఇద్దరు తీవ్రవాదుల చేతుల్లో బలి అయ్యారు. ఈ విషయం బీజేపీకి తెలియదా? రాహుల్ గాంధీ ఈ దేశంలో ప్రేమను నింపిన నాయకుడు. రాహుల్ గాంధీ పేరు ఉచ్చరించే హక్కు బీజేపీకి




లేదు. బీజేపీ అంటే మతతత్వ పార్టీ. మత చిచ్చు పార్టీ. బీజేపీ తీవ్రవాదుల పార్టీ. మతాల మధ్య చిచ్చుపెట్టాలి.. అందులో చలి కాచుకోవాలి. ఇదే బీజేపీ సిద్ధాంతం. ముస్లింల రిజర్వేషన్లు రద్దు చేస్తామనడం బీజేపీ తీవ్రవాది పార్టీ అనడానికి నిదర్శనం కాదా? కేవలం అగ్ర వర్ణాలకు కొమ్ము కాయడం తీవ్రవాదం అనిపించుకోదా? అణగారిన వర్గాలను తొక్కాలని బీజేపీ చూస్తుంది. ఈ దేశంలో రిజర్వేషన్లు గురించి మాట్లాడే హక్కు బీజేపీకి లేదు. బీజేపీ రాహుల్ గాంధీకి భయపడుతుంది. రాహుల్ పాదయాత్రతో ఈ దేశంలో ధైర్యం నింపాడు.బీజేపీ అంటే భారతీయ జుమ్లా పార్టీ. బీజేపీ అంటే భారతీయ జూట పార్టీ. రాహుల్ గాంధీ గారి వ్యాఖ్యలను బీజేపీ వక్రీకరించింది. ఈ దేశంలో బీజేపీ కి మించిన వేర్పాటు వాదుల పార్టీ ఇంకోటి ఉందా? మసీదుల మీద, చర్చ్ ల మీద, క్రిస్టియన్లు, ముస్లీం ల మీద ఊచ కోత కోసిన టెర్రరిస్టు పార్టీ ఈ బీజేపీ కాదా? ముస్లీం రిజర్వేషన్లు రద్దు చేస్తాం అని చెప్పడం టెర్రరిజం అనరా? ఈ దేశంలో అగ్రవర్ణాల కొమ్ము గాస్తున్నది బీజేపీ కాదా? కేవలం 10 శాతం మంది మీ తొత్తుల చేతుల్లోనే భారతీయ వ్యాపారం మొత్తం కేంద్రీకృతం కాలేదా? కేంద్ర ప్రభుత్వ ఉన్నత స్థాయి పోస్టుల్లో ఎంత మంది దళిత, గిరిజనులు ఉన్నారు? వెనుక బడిన విద్యార్థులకు స్కాలర్ షిప్స్ 40 శాతానికి ఎందుకు తగ్గించారు? ఓబీసీ విద్యార్థుల స్కాలర్ షిప్ లు ఎందుకు 15 శాతానికి తగ్గించారు? దళిత మహిళకు ప్రయోజనం చేకూర్చే కేంద్ర పథకాల నిధులను 20 శాతానికి ఎందుకు కోత పెట్టారు? 10 ఏళ్లుగా దేశ వ్యాప్తంగా దళిత గిరిజన మహిళలపై అత్యాచారాలు 15 నుంచి 32 శాతానికి ఎలా పెరిగాయి? వీటికి బీజేపీ నేతలు సమాధానం చెప్పాలి. బీజేపీని హెచ్చరిస్తున్నం.. మర్యాదగా రాహుల్ గాంధీకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం" అని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

# అక్టోబరు 1 నుంచి కొత్త పాలసీ

-మొదటిపేజీ తరువాయి

గత ప్రభుత్వం ప్రచారం చేసుకుందని విమర్శించారు. వాలంటీర్లే మెరుగైన సేవలు అందిస్తున్నారు, ప్రభుత్వ విజయానికి వారే ముఖ్య కారకులని కూడా చెప్పుకున్న గత ప్రభుత్వం... 2023 ఆగస్టు 15 తర్వాత వారి సేవలను పొడిగించకుండా ఎందుకు మోసం చేసిందన్నది అర్థంకాని విషయం అని పేర్కొన్నారు. 2023లోనే వాలంటీర్ల పదవీకాలం ముగిస్తే, ఎందుకు పొడిగించలేదని ప్రశ్నించారు. వాలంటీర్లు సర్వీస్ లో ఉన్నారో, లేదో కూడా అర్థంకాని పరిస్థితి నెలకొందని అన్నారు. ఇలా వాలంటీర్లను మోసం చేయడానికి కారణాలేంటో కూడా గత ప్రభుత్వంలో ఉన్నవారే చెబితే బాగుంటుందని మంత్రి పార్థసారథి సూచించారు.

ఏదేమైనా గానీ సమగ్ర నివేదికతో రావాలని సంబంధిత శాఖను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని, వాలంటీర్ల విషయంలో తమ ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

ఇక, వాలంటీర్లకు దినపత్రిక కొనుగోలు చేసేందుకు ప్రతినెలా ఇస్తున్న రూ.200 రద్దు చేస్తున్నట్టు మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు. దినపత్రిక కొనుగోలుకు సంవత్సరానికి గత ప్రభుత్వంలో రూ.102 కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. దినపత్రిక కొనుగోలుపై విచారణకు క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఉదయం 11 గంటలకు మొదలైంది. సుమారు 4 గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో మంత్రులు పలు ప్రధాన అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో న్యూ లిక్కర్ పాలసీ నివేదికకు ఆమోదం తెలిపారు. ఇటీవలే బుడమేరు బెజవాడను ముంచెత్తిన విషయం తెలిసిందే. భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా.. బుడమేరుకు మరమ్మతులు, లైనింగ్ పనులు చేయించేందుకు ఆమోదం కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే రేపటి నుంచి రాష్ట్రంలో 75 అన్న క్యాంటీన్లు ప్రారంభం కానుండగా.. వాటిపై కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. గత పాలకుల హయాంలో కీలకంగా ఉన్న వాలంటీర్ల వ్యవస్థపై సుదీర్ఘంగా చర్చించింది.ఏపీలో మందుబాబులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. నాణ్యమైన మద్యం బ్రాండ్లు ఉంచాలని.. సగటు మద్యం ధర రూ.99 నుంచి అందుబాటులో ఉంచాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించింది. ఈ మేరకు నూతన మద్యం పాలసీకి



బుధవారం ఆమోదం తెలిపింది

ఏపీ కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు

కొత్త మద్యం విధానానికి ఆమోదం

అందుబాటులోకి నాణ్యమైన బ్రాండ్లు, సగటు మద్యం ధర రూ.99గా నిర్ణయం

భోగాపురం విమానాశ్రయానికి అల్లూరి సీతారామరాజు పేరు

వాలంటీర్ వ్యవస్థపై సుదీర్ఘ చర్చ

ఏపీ కేబినెట్ సమావేశానికి ముందు మంత్రి నారా లోకేష్.. ఇతర మంత్రులతో తన ఛాంబర్ లో సమావేశమయ్యారు. ఆయన నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కు మంచి స్పందన వస్తోందని, ప్రజలు తనకు ఇచ్చిన వినతులను సంబంధిత మంత్రులకు అందజేసి.. వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

అక్టోబరు 1 నుంచి కొత్త పాలసీ

2019 కంటే ముందు రాష్ట్రంలో అమలులో ఉన్న లిక్కర్ పాలసీనే తీసుకు రావాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల కంటే ఎంతో కొంత తక్కువగా మద్యం ధరలు ఉండేలా లిక్కర్ పాలసీ ఉంటుందని చెబుతున్నారు. ఏయే ప్రాంతాల్లో ఎన్ని మద్యం దుకాణాలను నోటిఫై చేయాలి, దరఖాస్తు రుసుములు, నాన్ రిఫండబుల్ ఛార్జీలు, లైసెన్సు రుసుములు ఎలా ఉండాలి? తదితర అంశాలపై ప్రతిపాదనలను గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ఇప్పటికే అధ్యయనం చేశారు. ఇక వినియోగదారులు కోరుకునే అన్ని బ్రాండ్లూ అందుబాటులో ఉంచాలని మంత్రుల బృందం తీర్మానించింది. కేబినెట్ ఆమోదం తర్వాత?అక్టోబర్ 1 నుంచి కొత్త మద్యం పాలసీని తీసుకు రానున్నారు.గత ప్రభుత్వ హయాంలో సర్కారీ దుకాణాల పేరుతో జే బ్రాండ్ మద్యాన్ని విచ్చలవిడిగా అమ్మి సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు మంత్రి కొల్లు రవీంద్ర. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని క్వాలిటీ మద్యాన్ని సరసమైన ధరలకు అందిస్తామన్నారు.క్షేత్ర స్థాయి అధ్యయనంతో పాటు సీఎం చంద్రబాబు సూచనలతో కొత్త లిక్కర్ పాలసీని రూపొందించామన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేలా.. మద్యం అమ్మకాలు ఉండబోతున్నాయన్నారు నాదెండ్ల.పక్క రాష్ట్రాల ధరలతో పోటీ పడేలా, అందరికీ అందుబాటులో ఉండేలా, లిక్కర్ పాలసీలో ప్రతిపాదనలు చేశామన్నారు మంత్రి సత్యకుమార్.క్వాలిటీకి పెద్ద పీట వేయడంతో పాటు రేట్లు కూడా మందుబాబులకు అందుబాటులో ఉండేలా కొత్త లిక్కర్ పాలసీ రూపుదిద్దుకుంది.

ఇతర వివరాలు...

ఇంటింటికి వెళ్లి 100 రోజుల కూటమి ప్రభుత్వ పాలన గురించి వివరించేలా కార్యాచరణ

నూతన మద్యం విధానంపై మంత్రివర్గ సమావేశంలో చర్చ

అందుబాటులోకి నాణ్యమైన మద్యం బ్రాండ్లు... సగటు మద్యం ధర రూ.99గా నిర్ణయం

భోగాపురం ఎయిర్ పోర్టు పేరును మార్చేందుకు క్యాబినెట్ నిర్ణయం

ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ 'స్టెమీ' పథకం

ఆధార్ తరహాలో విద్యార్థులకు 'అపార్' గుర్తింపు కార్డులు

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన

రాష్ట్ర హోంశాఖలో కొత్త కార్పొరేషన్ ఏర్పాటు... కార్పస్ ఫండ్ గా రూ.10 కోట్లు

ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి డీమ్డ్ హోదా ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం

రూ.1000 కోట్లతో రాష్ట్రంలో బిట్స్-పిలానీ విద్యాసంస్థ స్థాపనకు చర్యలు

చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రానికి సిఫారసు

కౌలు కార్డుల నమూనా మార్చాలని క్యాబినెట్ నిర్ణయం. రైతు సంతకం అవసరం లేకుండానే కౌలు కార్డుల జారీ

పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు పాత ఏజెన్సీకే ఇవ్వాలని నిర్ణయం

మాజీ సైనికుల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటుకు క్యాబినెట్ నిర్ణయం

## వరద బాధితులకు గుడ్ న్యూస్..

ఏపీలో వరద బాధితులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో అధిక వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కింద నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్‌పి సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. ఉద్యానవన పంటలకు జరిగిన నష్ట పరిహారంలో భాగంగా 5 కోట్ల 78 లక్షల 18 వేల రూపాయలను విడుదల చేశారు. వర్షాలు, వరదల కారణంగా రాష్ట్రంలో చాలా మేరకు రహదారులు ధ్వంసమయ్యాయి. ఈ దెబ్బతిన్న రాష్ట్ర హైవేలకు ప్యాచ్ వర్క్ చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులను విడుదల చేసింది. రూ. 290.40 కోట్లు నిధులు విడుదల చేస్తూ రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు. వరద బాధితులకు అండగా నిలిచేందుకు దాతలు మేము సైతం అంటూ ముందుకొస్తున్నారు. బుధవారం నాడు ఉండవల్లిలో మంత్రి నారా లోకేష్‌ను కలిసిన పలువురు.. ఆయనకు విరాళాలు అందజేశారు. గుంటూరుకు చెందిన దామచర్ల శ్రీనివాసరావు ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రతినిధులు రూ.6,01,116 అందజేశారు. అమలాపురానికి చెందిన బోనం వెంకట చలమయ్య ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ బోనం కనకయ్య రూ.5 లక్షలు అందజేశారు. నంద్యాలకు చెందిన ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కాలేజీ ఎండీ ఎస్ దినేష్ రెడ్డి, కాలేజీ డీన్ బి సూర్యప్రకాశ్ రెడ్డి రూ.4 లక్షలు అందజేశారు.

## చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు షూటింగ్‌లకు రానని చెప్పా..

-మొదటిపేజీ తరువాయి

ఆయన్ని బలి చేశారు. రాజమండ్రి జైల్లో కలిసినప్పుడు ఆయన గుండె ధైర్యాన్ని చూశా. బాబులో ఆత్మస్థైర్యం ఏనాడూ దెబ్బతినలేదు. పాలన ఎలా ఉండాలో బాబు పక్కనే ఉండి నేర్చుకోవాలనుకున్నా. జైల్లో ఉన్నప్పుడు నేను సినిమా షూటింగులకు కూడా వెళ్లలేదు. షూటింగ్‌కు రావాలని ప్రొడ్యూసర్లు అడిగినా నేను రానని చెప్పా. విభజన కాలం నుంచి జగన్ పాలన వరకు రాష్ట్రం నలిగిపోతూనే ఉంది. చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం చాలా ఆనందంగా ఉంది" అని పవన్ తెలిపారు.

## హీరోయిన్ జెత్వానీ కేసులో లోతైన విచారణ జరగాల్సి ఉంది

ముంబయి హీరోయిన్ కాదంబరి జెత్వానీ కేసు ప్రకంపనలు సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. ఈ కేసు నేపథ్యంలో ముగ్గురు ఐపీఎస్ అధికారులను ఏపీ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. మరోవైపు ఈ అంశంపై ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు స్పందిస్తూ... జెత్వానీ కేసులో ప్రాథమిక విచారణ పూర్తయిందని... ఈ కేసులో ఇంకా లోతైన విచారణ జరగాల్సి ఉందని చెప్పారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిచడమే తమ లక్ష్యమని అన్నారు. లైంగిక దాడులను నివారించడం కోసం ప్రజల్లో అవగాహన కలిగిస్తున్నామని చెప్పారు. ఏలూరులో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పోలీసులు ధైర్యంగా పని చేసేలా వారిని సంసిద్ధం చేస్తున్నామని డీజీపీ చెప్పారు. పోలీసుల సంక్షేమం కోసం కొన్ని కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. పోలీస్ క్యాంటీన్ల వర్కింగ్ కేపిటల్ కింద రూ. 4.7 కోట్లు ఇచ్చామని చెప్పారు. పోలీస్ డిపార్ట్ మెంట్ లో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం విజయవాడ, విశాఖలో మాత్రమే సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లు ఉన్నాయని... అన్ని జిల్లా కేంద్రాల్లో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను అరికట్టడానికి యాంటీ నార్కోటిక్స్ విభాగానికి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. విధి నిర్వహణలో ఎక్కడైనా పొరపాట్లు జరిగితే ఎప్పటికప్పుడు సమీక్షించుకుని ముందుకు సాగుతామని చెప్పారు. చిన్నపిల్లలు, బాలికలపై జరుగుతున్న లైంగిక దాడులను అందరూ కలిసి అరికట్టాల్సిన అవసరం ఉందని డీజీపీ తెలిపారు.

ఏలూరు రేంజ్ లో ఉన్న ఏలూరు జిల్లా పశ్చిమగోదావరి జిల్లా కృష్ణాజిల్లా తూర్పుగోదావరి జిల్లా కాకినాడ జిల్లా, బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల ఎస్పీలతో డిజిపి ద్వారకా తిరుమలరావు బుధవారం నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.

డీజీపీ మాట్లాడుతూ ప్రతి జిల్లాలో పోలీసులకు నేర పరిశోధన పై అవగాహన కల్పించాం. స్తుతం గంజాయి అక్రమ రవాణా అక్రమ వినియోగం గంజాయి నివారణపై ఎక్కువ ఫోకస్ పెట్టాం.

మైనర్ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు ప్రత్యేకమైన శ్రద్ధ పెడతామని అన్నారు, కొంతకాలంగా జిల్లాల్లో ఉన్న సవాళ్లపై చర్చించుకోవడం జరిగింది అని అన్నారు.క్షేత్రస్థాయిలో బేసిక్ పోలీస్ బాగా చేయాలని కోరుకుంటున్నాం. పోలీస్ సిబ్బందితోపాటు ఎస్సైలు, సీఐలు, డీఎస్పీలు కూడా బేసిక్ పోలీసింగ్ చేసుకుంటూ ఉండాలి. సిబ్బంది యొక్క కొరతను అధిగమించుట కొరకు త్వరలో పోలీసులను రిక్రూట్ చేస్తాం, కొంత టైం పడుతుందపి అన్నారు.మహిళలు మరియు మైనర్ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని అన్నారు.

గంజాయి, మాదకద్రవ్యాల పై ప్రజలకు అన్ని పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో ఉన్న అన్ని స్కూళ్లు కాలేజీలు వద్ద విద్యార్థిని విద్యార్థులకు గంజాయి వలన కలిగే అనర్థాలను గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, పోలీసులు నైపుణ్యాలను పెంపొందించుకుని, పనితీరును మెరుగు పరుచుకోవాలని అన్నారు.ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లను విజయవాడ మరియు విశాఖపట్నంలోనే ఉన్నాయని సదరు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లను అన్ని జిల్లాలలో ఏర్పాటు చేయడం కొరకు ముఖ్యమంత్రికి కి తెలియ పరచగా అయన అంగీకరించినారని, త్వరలోనే సైబర్ పోలీస్ స్టేషన్లను అన్ని జిల్లాలలో ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

కొత్త చట్టాల గురించి అన్ని పోలీస్ స్టేషన్లో అవగాహన కార్యక్రమాలు జరిగినాయి.ఈ మధ్యకాలంలో నూజివీడు రూరల్ మండలం పల్లెరముడి గ్రామంలో ఒక మైనర్ బాలికపై జరిగిన అఘాయిత్యాన్ని పురస్కరించుకొని 48 గంటల లోపు ముద్దాయిని అరెస్టు చేసి ముద్దాయిని రిమాండ్ ఏలూరు జిల్లా పోలీస్ సిబ్బంది పంపించారని అన్నారు.

ఈ సమావేశానికి ఏలూరు రేంజ్ ఐజీ జి. వి.జి అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్, పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయిం అస్మి, ర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహారావు, కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, కాకినాడ ఎస్పీ విక్రాంత్ పాటిల్, , బి .ఆర్.అంబేద్కర్ కోనసీమ ఎస్పీ బొడ్డేపల్లి కృష్ణారావు హాజరయ్యారు.

## వరదల్లో సర్వం... కోల్పోయాం ఆదుకోండి..

అమరావతి: ఉండవల్లిలోని నివాసంలో విద్య, ఐటీ ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్, కు విన్నపాలు వెల్లువెత్తాయి. మంగళగిరి నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. మంత్రి నారా లోకేష్ ను స్వయంగా కలిసి తమ సమస్యలను విన్నవించారు. 31వ రోజు ప్రజాదర్బార్ లో ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి.. వారి నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు. ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని, సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. మంగళగిరి నియోజకవర్గం నుంచి వచ్చిన విజ్ఞప్తులు ఇటీవల సంభవించిన వరదలకు తమ ఇళ్లు పూర్తిగా నీటమునిగాయని, ఇంట్లోని వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాలు ధ్వంసమయ్యాయని ఉండవల్లికి చెందిన సీహెచ్ శ్రీనివాస్, ఏ.సుబ్రహ్మణ్యం, ఎన్.వెంకట్రావు, సైదులు మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. నష్ట పరిహారం అందించడంతో పాటు ఎలక్ట్రానిక్ వస్తువుల మరమ్మతుల కోసం విజయవాడ లో మాదిరిగా గుంటూరు జిల్లాలోనూ ఉచిత సర్వీస్ సెంటర్ ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఆభరణాల తయారీ కోసం తాము ఇచ్చిన 630 గ్రాముల బంగారాన్ని మంగళగిరిలో పనిచేసే పశ్చిమ బెంగాల్ కు చెందిన గోబెడ్ అనే వ్యక్తి అపహరించాడని, బంగారంతో పశ్చిమ బెంగాల్ కు పారిపోయిన అతడిని అరెస్ట్ చేసి తమ బంగారాన్ని అప్పగించేలా తగిన చర్యలు తీసుకుని మంగళగిరికి చెందిన భువనగిరి బి.రవికుమార్, పి. కిరణ్, జి. నాగసాయి మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. దివ్యాంగురాలైన తాను అనారోగ్యంతో బాధపడుతున్నానని, ఓపెన్ హార్ట్ సర్జరీ కోసం ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని తాడేపల్లికి చెందిన వనమా అమ్ములు మంత్రి నారా లోకేష్ కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన సాయం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మంగళగిరి ఆటోనగర్ లో తమ కుటుంబానికి చెందిన 5 సెంట్ల స్థలాన్ని పఠాన్ ఆలీ బాష, పఠాన్ అశోక్ అన్యాక్రాంతం చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని మసీద్ దరియాబి మంత్రి నారా లోకేష్ ను కలిసి కన్నీటిపర్యంతమయ్యారు. కుమార్తె వివాహం కోసం తమ స్థలం రిజిస్ట్రేషన్ పత్రాలను అప్పటి ఆటోనగర్ ప్రెసిడెంట్ ఆలీ బాష వద్ద తనఖా పెట్టి లక్ష రూపాయలు అప్పు తీసుకున్నాం. అనంతరం అప్పు చెల్లించి తమ పత్రాలను తిరిగివ్వాలని కోరాం. ఫోర్జరీ సంతకాలతో తమ స్థలాన్ని ఇతరులకు విక్రయించి ఆలీ బాష, పఠాన్ అశోక్ అన్యాయం చేశారు. దోషులను శిక్షించి తమ స్థలాన్ని అప్పగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.


తన వద్ద అప్పుగా తీసుకున్న రూ.17 లక్షలను తిరిగి చెల్లించకుండా.. వైసీపీ నేత దేవినేని అవినాష్ అండతో బెదిరిస్తున్నారని ఉండవల్లికి చెందిన కూనపురెడ్డి రమేష్ మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. విజయవాడకు చెందిన బీవీ సుబ్బారెడ్డి తన వద్ద రూ.17 లక్షలు అప్పుగా తీసుకున్నారని, దేవినేని అవినాష్ అనుచరులతో కలిసి తనవద్ద ఉన్న ప్రామిసరి నోట్లను, చెక్కులను బలవంతంగా లాక్కున్నారని వాపోయారు. పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదన్నారు. విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. మంగళగిరి ఇస్లాంపేటలో నివాసముండే తమకు సొంత ఇంటి స్థలం ఉందని, శాశ్వత ఇల్లు నిర్మించుకునేందుకు తగిన ఆర్థికసాయం చేయాలని షేక్ అన్వర్ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

## ఉమ్మడి ప్రకాశంలో

# వైసీపీకి బిగ్ షాక్

- వైసీపీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి బాలినేని
- నేడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో భేటి
- రాజకీయాలకు అతీతంగా సాయం చేస్తానని హామీ



(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, సెప్టెంబర్ 18)

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కి స్వయాన మామ మాజీ మంత్రి బాలినేని. గత ఎన్నికల నాటి నుంచి ఎప్పుడెప్పుడు బాలినేని వైసీపీని వీడుతారా అని ఎదురు చూస్తున్న ఆయన అభిమానులకు ఎట్టకేలకు ఆయన నిర్ణయం వెల్లడైంది. బుధవారం ఆయన వైసీపీని వీడుతున్నట్లు ప్రకటించారు. ఇప్పుడు బాలినేని తాను వైసీపీని వీడుతున్నట్లు నేరుగా జగన్‌కు లేఖ రాసారు. అందులో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. బాలినేని జనసేనలో చేరాలని నిర్ణయించారు. గురువారం పవన్‌తో భేటీ కానున్నారు. ఇప్పటికే బాలినేనికి జనసేన నుంచి ఆఫర్ వచ్చినట్లు తెలుస్తోంది.

**బాలినేని లేఖ**

బాలినేని వైసీపీకి గుడ్ బై చెప్పారు. మంత్రివర్గ విస్తరణలో బాలినేనిని పక్కన పెట్టిన సమయం నుంచి ఆయన ఆగ్రహంతో ఉన్నారు. ఒంగోలు ఎంపీగా సిట్టింగ్‌గా ఉన్న మాగుంట శ్రీనివాసరెడ్డికే తిరిగి సీటు ఇవ్వాలని చివరి నిమిషం వరకు బాలినేని పట్టు బట్టారు. చెవిరెడ్డిని ఎంపీగా పోటీ చేయించటాన్ని వ్యతిరేకించారు. ఇక ఎన్నికల ఫలితాల తరువాత ఈవీఎంల పైన బాలినేని న్యాయ పోరాటానికి దిగారు. కానీ పార్టీ నుంచి సహకారం లేకపోవటం పైన అసహనం వ్యక్తం చేసారు. తాజాగా జగన్‌ను కలిసి తాను పార్టీ వీడాలని అనుకుంటున్నట్లు చెప్పారు.

**ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌తో భేటీ**

ఆ సమయంలో పార్టీ జిల్లా అధ్యక్ష బాధ్యతలు తీసుకోవాలని, పార్టీలో కొనసాగాలని జగన్ సూచించారు. ఆ ప్రతిపాదనను బాలినేని తిరస్కరించారు. ఇక కొద్ది రోజులుగా మెగా బ్రదర్ నాగబాబుతో బాలినేని టచ్‌లో ఉన్నారు. తాజాగా హైదరాబాద్‌లో నేరుగా సమావేశమయ్యారు. గతంలోనూ పవన్‌ను బాలినేని ప్రశంసించిన సందర్భాలు ఉన్నాయి. బాలినేని గురించి పవన్ సానుకూలంగా వ్యాఖ్యలు చేసారు. ఇప్పుడు టీడీపీలో ఒంగోలులో సిట్టింగ్ ఎమ్మెల్యే ఉండటంతో జనసేనలో చేరాలని నిర్ణయించిన బాలినేని నేడు (గురువారం) జనసేనాని పవన్‌తో సమావేశం కానున్నారు.

**జగన్‌కు లేఖలో**

ఇక, జగన్‌కు బాలినేని రాసిన లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. తాను అయిదు సార్లు ఎమ్మెల్యేగా రెండు సార్లు మంత్రిగా పని చేసిన విషయాన్ని గుర్తు చేసారు. నిర్ణయాలు సరిగ్గా లేని సమయంలో తాను జగన్‌ను ప్రశ్నించానని పేర్కొన్నారు. రాజకీయాల్లో ప్రజా తీర్పు ఎలా ఉన్నా గౌరవించాలన్నారు. రాజకీయాలు వేరు, బంధుత్వాలు వేరని వ్యాఖ్యానించారు. భాష హుందాగా ఉండాలని, విలువలు కాపాడాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధుల పైన ఉందన్నారు. వ్యక్తిగత కారణాలతోనే తాను పార్టీ వీడుతున్నట్లు లేఖలో పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా తన వద్దు వచ్చిన ప్రతీ ఒక్కరికి సాయం చేసానని లేఖలో వివరించారు.

## రహదారి నిర్మాణానికి భూసేకరణ పనులు

# వేగవంతం చేయాలి

### కలెక్టర్ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 18)

బళ్ళారి-కడప-విజయవాడ జాతీయ రహదారి నిర్మాణ పనుల కింద జిల్లాలో చేపట్టిన భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆమె రెవెన్యూ అధికారులతో సమావేశమై బళ్ళారి-కడప-విజయవాడ జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా ప్యాకేజీ 10, 11, 12, 13, 14 కింద జిల్లాలో చేపట్టిన భూ సేకరణ ప్రక్రియ పురోగతి పై ప్యాకేజీ వారీగా, మండలం, గ్రామాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బళ్ళారి -కడప- విజయవాడ జాతీయ రహదారి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తునందున, ఈ జాతీయ రహదారి పనుల కింద జిల్లాలో ప్యాకేజీ వారీగా చేపట్టిన భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు భూసేకరణ పనులు త్వరతగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. బికెవి జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి కోర్టులో పెండింగ్ ఉన్న కేసులు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని, అలాగే భూములు కోల్పోయిన వారికి త్వరగా నష్టపరిహారాన్ని చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, తహసీల్దార్లను ఆదేశించారు.త్వరితగతిన భూసేకరణ పూర్తి చేసేందుకు మండల స్థాయిలో దృష్టి సారించాలన్నారు. వివాదాస్పద భూ సమస్యలను పరిష్కరించే విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. భూములకు నష్ట పరిహారం చెల్లింపు విషయంలో వాస్తవ హక్కుదారులకు గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, ఎస్డిసి వరకుమార్, జిల్లా ఆటవీ శాఖ అధికారి శ్రీనివాస రావు, ఒంగోలు, కనిగిరి ఆర్డీఓలు సుబ్బారెడ్డి, జాన్ ఇర్విన్, ఎన్హెచ్ఏఐ పీడీ విద్యాసాగర్, సంబంధిత తహసీల్దార్లు, వీఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.



## రూ.14,11,116 ల విరాళాన్ని సిఎం చంద్రబాబుకు అందజేసిన ఎమ్మెల్యే దామచర్ల



(షణ్ముఖ వెలుగు, విజయవాడ, సెప్టెంబర్ 18)

విజయవాడ వరద బాధితులుకు ఒంగోలు నగరంలోని ప్రముఖుల నుండి సేకరించిన రూ.14,11,116 ల నగదును చెక్కు రూపంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు బుధవారం విజయవాడలో అందజేశారు. విరాళాలు అందించిన వారిలో స్నేహ సేవిత కమిటీ సభ్యులు రూ.5,00,000, ఆచార్య రంగ కిసాన్ సంస్థ సభ్యులు రూ.1,00,000, భాగ్యనగర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రూ.1,00,000, నర్సింగ్ హోమ్ హాస్పటల్ రూ.1,00,000, ఎడ్యుకేషనల్ రీచర్జ్ అకాడమీ రూ.1,50,000, అజయ్ బాబు రూ.11,116, రాయపాటి హనుమంతరావు రూ.50,000, చుండూరి సుకన్య రూ.50,000, కట్ట వెంకటేశ్వర్లు రూ.1,00,000, లింగంగుంట రవిబాబు రూ.1,00,000, కృష్ణారావు రూ.50,000, అయ్యప్ప సేవా సంఘం రూ.1,00,000 వెరసి రూ.14,11,116లను సిఎం కి అందజేశారు.

## వెలుగొండ ముంపు గ్రామాలకు మహర్దశ



పుచ్చకాయలపల్లి - సుంకేసుల గ్రామాల మధ్య తారు రోడ్డు నిర్మాణం

తారు రోడ్డు నిర్మాణానికి రూ.51 లక్షల నిధులు మంజూరు

తీరనున్న నిర్వాసితులకు రహదారి కష్టాలు

## నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 18)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్‌లో నాలుగు కొత్త బస్సులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్ నుండి ఆర్టీసీ డిపో వరకు స్వయంగా తానే బస్సు నడిపి అందరిని ఉత్సాహపరిచారు. మీడియాతో మాట్లాడుతూ 1986వ సంవత్సరంలో ఏర్పడిన మార్కాపురం ఆర్టీసీ డిపో క్రమక్రమంగా ఎదగి ఇవాళ 103 బస్సులతో పశ్చిమ ప్రకాశంలోనే మార్కాపురంపెద్ద డిపో గా ఎదిగి ప్రజలకు సేవలు అందిస్తుందని తెలిపారు. త్వరలోనే మార్కాపురం జిల్లా ఏర్పాటుకు చొరవ తీసుకొని ప్రభుత్వ పెద్దలతో మాట్లాడతానని, వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి రైతుల కళ్ళల్లో ఆనందం చూస్తానని అన్నారు. ఈ సందర్భంగా పొదిలి పట్టణంనకు చెందిన సుబ్బారావు విజయవాడ వరద బాధితుల సహాయార్థం సీఎం సహాయ నిధికి లక్ష రూపాయల చెక్కును ఎమ్మెల్యే కందుల (తరువాయి 4లో...)



## ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ బడి భోజన పథకం అమలు చేయాలి

### కలెక్టర్ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 18)

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, విద్యాశాఖ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్లో విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. మధ్యాహ్న భోజన పథకం అమలులో, ఆహార పట్టికను అమలుచేసే విషయంలో ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని కలెక్టర్ కోరారు. విద్యార్థులు పాఠశాలల్లో పెడుతున్న భోజనం ఇష్టంగానే తింటున్నారా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన పథకంను తరచూ పరిశీలించాలని సూచించారు. పాఠశాలల్లో రక్షిత మంచినీటిని అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, కుకింగ్ ఏజెన్సీ వారు మాట్లాడుతూ, వారంలో రెండు రోజులపాటు పులిహోర పెడుతున్నారని, (తరువాయి 4లో...)

# నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల







నారాయణరెడ్డికి అందించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ, తెలుగుదేశం నాయకులు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ బడి భోజన పథకం అమలు చేయాలి



దానిని ఒక రోజుకు కుదించాలని సూచించారు. కోడి గుడ్లను ఉడికించి 5 రోజులు ఇస్తున్నారని, రెండు మూడు రోజులు కోడిగుడ్డు కర్రీ రూపంలో ఇస్తే బాగుంటుందని అన్నారు. రాగి జావను తీసుకోవడానికి పిల్లలు ఇష్టపడటం లేదని, రాగి లడ్డు, లేదా బిస్కెట్ల రూపంలో ఇవ్వాలని, అలాగే రైసు, సాంబారు విడిగా వుంటే బాగుంటుందని ఉపాధ్యాయులు కలెక్టరు వివరించారు. మెనూ చార్జీలు పెంచాలని, ప్రస్తుతం ఇస్తున్న మెనూ చార్జీ సరిపోవడం లేదని, అలాగే తక్కువ రేటు తో గ్యాస్ సరఫరా చేయాలని కుకింగ్ ఏజెన్సీ నిర్వహకులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆహార పట్టికలో మార్పులు చేస్తూ ప్రభుత్వానికి నివేదికను పంపుతామన్నారు. మధ్యాహ్న బడి భోజన పథకంగా అమలు పై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందని, అలాగే విద్యా బోధనతో పాటు పాఠశాల నిర్వహణ, వేస్ట్ మేనేజ్మెంట్, శానిటేషన్ ఇంప్రూవ్మెంట్, వాటర్ సదుపాయం, హ్యాండ్ వాష్ ప్రక్రియ తదితర అంశాలపై కూడా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖాధికారి సుభద్ర, డిప్యూటీ డిఈఓ సుబ్బారావు, ఎంఈవోలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కుకింగ్ ఏజెన్సీ నిర్వహకులు, తదితరులు పాల్గొన్నారు.

# వెలుగొండ ముంపు గ్రామాలకు మహర్దశ

**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, సెప్టెంబర్ 18)**

వెలుగొండ ప్రాజెక్ట్ ముంపు గ్రామలు సుంకేసుల, కలనూతల, గుండంచర్ల గ్రామాల నిర్వాసితులు అనేక సంవత్సరాల నుంచి రహదారిపై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఆ ముంపు గ్రామాలకు వెళ్లాలంటే కొండ పైనుంచి వెళ్లాలి. కొండపై వర్షాలు పడి కొండచేరీలు విరిగిపడి, రహదారి మొత్తం వర్షానికి దెబ్బతిన్న పరిస్థితి గత 20 ఏళ్ల నుంచి మారలేదు. దీంతో రాకపోకలకు వాహనాదారులు అనేక అవస్థలు పడుతున్నారు. వాహనదారులు సొంత నిధులతో మట్టి తోలించు కొన్ని పెద్దపెద్ద గుంతలు పూడ్చుకొని వాహనాలు నడుపుకునేవారు. ప్రభుత్వాలు మారిన నిర్వాసితుల కష్టాలు పట్టించుకున్న నాధుడే లేదని ముంపు గ్రామ ప్రజలు అనేకసార్లు ప్రభుత్వ అధికారులకు విన్నపించుకున్నప్పటికీ బూడిదలు పోసిన పన్నీరు లాగా మిగిలిపోయింది. నిర్వాసితులకు రావాల్సిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాలను కోరగా 10 సంవత్సరాల నుంచి పబ్బం గడుపుతున్నారు. ముంపు గ్రామంలో అనేక సమస్యలు విద్యుత్, నీరు, ప్రభుత్వం నుంచి వచ్చే కొన్ని నిధులు ఆగిపోవడంతో ముంపు గ్రామ ప్రజలు సమస్య లతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2024లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ముంపు గ్రామల నిర్వాసితులు, టిడిపి నాయకులు వారి సమస్యలు యర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబుకు వివరించగా తక్షణమే స్పందించి వెలిగొండ ప్రాజెక్టు ఎస్సీ అబ్బు సలీంకు తెలియజేశారు. అనంతరం ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు ముంపు గ్రామ నాయకులు సర్పంచి ఇండ్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు,మాజీ సర్పంచి అనుముల ప్రసాదు, యాన వెంకటేశ్వర్లు, ఒంగోలులో ఎస్సీని కలిసిశారు. అనంతరం ఎస్సీ స్పందించి వెలుగొండ ప్రాజెక్ట్ ముంపు గ్రామాల తారు రోడ్డుకు రూ.51 లక్షల నిధులు మంజూరు చేశారు. అనంతరం ముంపు గ్రామ ప్రజలు నాయకులు కూటమి ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు.

# యోబు పార్థివ దేహానికి నివాళులర్పించిన దద్దాల







**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 18)**

మండలంలోని నేలటూరి గొల్లపల్లి గ్రామానికి చెందిన వైసీపీ ఎస్సీ నాయకులు ముండ్లపాటి యోబు మరణవార్త తెలుసుకొని వారి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని వేడుకుంటూ కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దంతులూరి ప్రకాశం, జడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఎస్సీ నాయకులు కటికల వెంకట రత్నం, సర్పంచ్ గొడి నారాయణరెడ్డి, గ్రామ నాయకులు డేగా పెదనారాయణ, దాసరి మాల్యాద్రి, కాసుల వెలుగొండ రాయుడు, డేగా నాగార్జున, మితుకుల్ల వెంకట్రావు, బింగినపల్లి పెదనాగూర్, పెరికే ఏలేష్, ప్రభుదాస్, బింగినపల్లి రఫీ, ఉప్పలపాటి కొండయ్య, బైలడుగు రమణయ్య, మీతుకుల్ల ప్రభాకర్, వెంకట నరసరెడ్డి, బీరం మల్లికార్జునరెడ్డి, రామయ్య, అబ్రహం, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహార మాసోత్సవాలు





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 18)**

ఈ నెల 18వ తేదీ బుధవారం కనిగిరి మండలం వంగపాడు, కృష్ణాపురం అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహార మాసోత్సవాలు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవీఎస్ పార్వతి అధ్యక్షతన నిర్వహించారు. వివిధ పోషక పదార్థాలను అంగన్వాడి కేంద్రంలో ప్రదర్శించి, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, పెద్దలతో సమావేశం నిర్వహించి, పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అన్ని రకాల పోషక పదార్థాలను తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఏవి లోపించిన పోషకాహార లోపానికి గురవుతారన్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పోషక పదార్థాలతో పాటు, చిరు,పప్పు ధాన్యాలు, పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు తీసుకోవాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, పర్యావరణాన్ని కాపాడుటకు మొక్కలు నాటి పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఆటపాటలతో, బోధనా కిట్లతో బోధించే పూర్వ ప్రాథమిక విద్యకు 3-6 సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపాలన్నారు. అనంతరం గర్భిణులకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించిన అనంతరం గ్రామంలో పోషకాహార ప్రాముఖ్యత తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, పంచాయతీ సెక్రెటరీ వెంకట కొండయ్య, డీలర్ సత్యం, ఏఎన్ఎం మున్నీసా బేగం, ఎమ్మెల్యే హెచ్ పి జాషువా, కార్యకర్తలు వై.విజయ కుమారి ,రాజేశ్వరి ,శైలజ ఆశా వర్కర్ సలోమి, హెల్పర్స్ బీబిజాన్, సింధుజ, లావణ్య, మాజీ సర్పంచ్ వెంకటరత్నం, గర్భిణులు బాలింతలు, పిల్లలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# "మైన్" డైమండ్ షో

## మలబార్ గోల్డ్ - డైమండ్స్, ఒంగోలు

## 18 సెప్టెంబర్ నుండి 23 సెప్టెంబర్ వరకు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 18)**

ప్రపంచంలో అతి పెద్ద జ్యూవెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ - డైమండ్స్ తమ ఒంగోలు షోరూంలో " మైన్ డైమండ్స్" షోని ప్రారంభించింది. మలబార్ గోల్డ్ - డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ సంబందించిన మూలమైన సంస్థ. ఈ సంస్థ తమ ఒంగోలు షోరూంలో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభించారు. ఈ డైమండ్ షోని ముఖ్య అతిథులుగా శ్రేయోభిలాషులు, మలబార్ గోల్డ్ - డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. వినియోగదారులు, ఈ డైమండ్ షోలో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాలు ,ప్లాటినం ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నారు. మీకు నచ్చి సొంతం చేసుకొనే విధంగా కేవలం మలబార్ గోల్డ్ - డైమండ్స్ ఒంగోలు షోరూంలో 18 సెప్టెంబర్ నుండి 23 సెప్టెంబర్ 2024 వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుంది అని షోరూం హెడ్ మైఖేల్ మనోజ్ తెలిపారు. వినియోగదారులు కొనుగోలు చేయాలనుకున్న బంగారం విలువలో 10% ముందుగా చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ సదుపాయాన్ని పొందవచ్చు. తద్వారా భవిష్యత్తులో పెరిగే బంగారం ధరల నుండి లబ్ది పొందవచ్చు. ఈ ఆఫరు ద్వారా నగలు కొనుగోలు చేసిన వారు, బుక్ చేసిన రోజు ధర లేదా కొనుగోలు చేసిన రోజు ధర, ఏ ధర తక్కువ ఉంటే ఆ ధర చెల్లించే సదవకాశం ఉందన్నారు. మలబార్ గోల్డ్ - డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారం, వజ్రాల పై 100 శాతం విలువ, నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్యూఐడీ బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28 పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజీఐ, జీఐఏ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ, బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది.

మలబార్ గోల్డ్ -డైమండ్స్ గురించి విభిన్న వ్యాపార సమ్మేళనాలతో స్థాపించబడిన ప్రముఖ భారతీయ వ్యాపార సంస్థ మలబార్ గ్రూపు యొక్క ఫ్లాగ్షిప్ కంపెనీ. మలబార్ గోల్డ్ - డైమండ్స్. భారతదేశంలోని కేరళ రాష్ట్రంలో 1993 సంవత్సరంలో స్థాపించబడిన మలబార్ గోల్డ్ - డైమండ్స్, నేడు 350కి పైగా షోరూములు, 14 హోల్ సేల్ యూనిట్లు, కార్యాలయాలు, డిజైన్ కేంద్రాలు మరియు ఫ్యాక్టరీలతో భారతదేశం, ఆస్ట్రేలియా, కెనడా, యూకే, యూఎస్ఏ, మిడిల్ ఈస్ట్ మరియు ఫార్ ఈస్ట్ వంటి 13 దేశాల్లో బలమైన రిటైల్ నెట్ వర్క్ కలిగి ఉన్నది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద జ్యువెలరీ రిటైలర్లలో 6వ స్థానంలో నిలిచింది మరియు డెలాయిట్ యొక్క గ్లోబల్ పవర్స్ ఆఫ్ లగ్జరీ గూడ్స్ 2023 ర్యాంకింగ్ లో 19వ స్థానం కైవసం చేసుకుంది.

# ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం నిర్వహణ

## కలెక్టర్ తమీమ్ అన్సారియా

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 18)**

ఫోటో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2025 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఫోటోఓటర్ల జాబితాల డోర్ టు డోర్ వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏ ఆర్ ఓ లతో, సమావేశం నిర్వహించి, వారికి జిల్లాలో నిర్వహిస్తున్న ఫోటోఓటర్ల జాబితాల ప్రత్యేక సంక్షేప్తి సవరణ కార్యక్రమం షెడ్యూల్ ను వివరించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఫోటోఓటర్ల జాబితాల ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం చేపట్టామన్నారు. ఇందులో భాగంగా ఫోటో ఓటర్ల జాబితాల డోర్ టు డోర్ వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు, ఈ కార్యక్రమం పై ముందుగా బిఎల్ఓ లకు తగిన అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. డోర్ టు డోర్ వెరిఫికేషన్ లో మరణించిన ఓటర్ పేరు జాబితా నుండి తొలగించడానికి, షిఫ్ట్ అయితే సవరించడానికి, 18 సంవత్సరాలు దాటిన వారిని కొత్త ఓటర్ గా ఫారం-6 ద్వారా నమోదు చేయడానికి, జాబితాలలో సరిగా ఫోటోలు కనిపించక పోయిన, తప్పులు ఉన్న నిబంధనల మేరకు సవరణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 29 నాటికి పూర్తి చేసి సమగ్ర ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించడం జరుగు తుందన్నారు. ఈ జాబితాలపై క్లెయిములు అభ్యంతరాలు నవంబర్ 28 వరకు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో నవంబరు 9, 10 మరియు 23, 24 తేదీలు శని, ఆదివారాలలో జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో బి ఎల్ వో లు అందుబాటులో ఉండి ఓటర్ల జాబితాలు, సంబంధిత ఫారాలు అందుబాటులో ఉంచి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 24 నాటికి క్లెయిమ్ లు, అభ్యంతరాలు పరిష్కరించడం, 2025 జనవరి 6 నాటికి తుది ఫోటో ఓటర్ల జాబితాలు ప్రచురించడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని జిల్లా కలెక్టర్ సూచించారు. డోర్ టు డోర్ వెరిఫికేషన్ కార్యక్రమం పక్కాగా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఏఆర్ఓ లు, తహసీల్దార్లతో సమావేశమై ఫోటో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ-2025 కార్యక్రమంలో బాగంగా చేపట్టాల్సిన అంశాలపై తగు సూచనలు, ఆదేశాలు ఇవ్వడం జరిగింది. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీలో భాగంగా ఇంటింటా ఓటర్ల సర్వే కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే రెవెన్యూ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అలాగే మీ కోసం లో వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన నాణ్యతతో దరఖాస్తు దారునికి పరిష్కారం చూపాలని కలెక్టర్ తెలిపారు. అలాగే మండల పరిధిలో ఎక్కడా అక్రమ ఇసుక రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, డిఆర్ఓ శ్రీలత, ఎఆర్ఓ సుబ్బారెడ్డి, జాన్ ఇర్విన్, శ్రీ కుమార్, లోకేశ్వర రావు, నాగజ్యోతి, సత్యనారాయణ, వివిధ రాజకీయ పార్టీల సభ్యులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సూదన గుంటలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 18)**

ప్రధానమంత్రి మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల్లో భాగంగా రెండో రోజు మండలంలోని సూదనగుంట గ్రామంలో మండల ఈఓపీ ఆర్డీ పివి కృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్కూల్లోని విద్యార్థిని, విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి పద్మ, టీడీపీ నాయకులు తూము జయరామిరెడ్డి, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





# పీవీఆర్ బాలికొన్నత పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయురాలు జ్యోత్స్నదేవి సస్పెండ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 18)

ఒంగోలు పట్టణంలోని పి.వి.ఆర్ బాలికొన్నత పాఠశాలలో పీడీగా విధులు నిర్వహిస్తున్న జ్యోత్స్నా దేవి విద్యార్థినిలను వేధిస్తూ, శిక్షిస్తున్న కారణంగా పేరెంట్ అయిన రావిపాటి లక్ష్మి జిల్లా కలెక్టర్ కి స్పందన కార్యక్రమంలో ఇచ్చిన ఫిర్యాదుపై డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు 9.9.2024న విచారణ జరిపారు. విచారణలో ఆరోపణలపై తగు సాక్ష్యాలను పరిశీలించిన మీదట ఆ మేరకు ఇచ్చిన విచారణ నివేదిక మేరకు కలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లా విద్యాశాఖాధికారి, ఒంగోలు వారు సదరు ఉపాధ్యాయినిని సస్పెండ్ చేస్తూ ఈ నెల 18వ తేదీ ఉదయం పాఠశాల హెడ్మాస్టర్‌కి ఆదేశాలు పంపారు.

# స్విమ్మింగ్ ఛాంపియన్ గోపనబోయిన శ్రీనివాస్‌ను సత్కరించిన పొదిలి శ్రీ వివేకానంద విద్యాసంస్థల కరెస్పాండంట్ కేవీ రమణారెడ్డి





(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 18)

ఇటీవల నేపాల్ లో జరిగిన అంతర్జాతీయ స్విమ్మింగ్ పోటీలలో వివిధ విభాగాలలో వరుసగా మూడు స్వర్ణ పతకాలు సాధించి పొదిలి పేరును అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చినందుకు శ్రీనివాస్‌ని శాలువా, పూల మాలతో ఘనంగా సత్కరించి రూ.10 వేల నగదు బహుమతిని అందించారు. భవిష్యత్‌లో జరుగబోయే పోటీలకు కూడా తమవంతు సహకారం ఎప్పుడు ఉంటుందని కేవీ రమణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు లభించిన ఈ గౌరవానికి చాలా ఆనందంగా ఉందని రాబోయే రోజుల్లో మరిన్ని పతకాలు సాధించి పొదిలికి మంచి పేరు తీసుకొస్తానని అన్నారు. విద్యాసంస్థల డైరెక్టర్ వై.వెంకటేశ్వరరావు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎంవీ కుమార్, ఏఓఅశోక్ బండి, ఎద్దు నగేష్ పాల్గొన్నారు.

# ఉలవపాడు ఎంపీడీవో ఆఫీస్ నందు మొక్కలు నాటే కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 18)

మండల కేంద్రమైన ఉలవపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు బుధవారం మొక్కలు నాటు కార్యక్రమంలో యన్ విజయ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పివి రమణయ్య యం.ఈ.ఓ-2, సిహెచ్ కోటేశ్వరరావు పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , మండల కార్యాలయ సిబ్బంది వారు పాల్గొని కార్యాలయ ప్రాంగణం నందు మొక్కలు నాటి కార్యక్రమంలో విజయవంతం చేశారు.

# మార్కాపురం ఏబీసీడబ్ల్యూవో షేక్ జబ్బార్‌పై విచారణ జరపాలి




## కలక్టరేట్ వద్ద ధర్నా

## కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ ప్రకాశం జిల్లా కమిటీ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 18)

మార్కాపురం బీసీ హాస్టళ్ల సహాయ సంక్షేమ అధికారి ఏబీసీడబ్ల్యూవో జబ్బార్‌పై సమగ్ర విచారణకు కమిటీ వేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ వినోద్ మాట్లాడుతూ గత రెండేళ్ల కాలంలో ముఖ్యంగా ఈ నెల రోజుల కాలంలో ఎస్కే జబ్బార్ ప్రవర్తన కారణంగా హాస్టల్ విద్యార్థులు, వర్కర్లు సమస్యలు ఎదుర్కొన్నారు. వీటిపై కొన్నిసార్లు స్పందన కార్యక్రమంలో అర్జీలు ఇచ్చాము, జిల్లా అధికారికి వినతి పత్రాలు ఇచ్చాం.

వీటికి స్పందించి మూడుసార్లు మెమోలు కూడా జారీ చేశారు. అయినా ఈ అధికారి ప్రవర్తన మారలేదు. ఈయన పరిధిలో మార్కాపురం, కనిగిరి, యర్రగొండపాలెం గతంలో గిద్దలూరు నియోజకవర్గాల్లో ఉన్న హాస్టళ్లు ఉన్నాయి. మారుమూల ప్రాంతాల్లో వున్న హాస్టళ్ళపై కన్నేసి, అర్హత లేని విద్యార్థుల పేర్లను రాసుకొని ప్రభుత్వాన్ని మోసం చేసి డబ్బులు కాజేశారు. ఈ హాస్టల్లో ఉన్న 20 మంది విద్యార్థులకు కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెనూ అమలు చేయడం లేదని తెలిపారు.

**వీటికి సంబంధించి కొన్ని సమస్యలు**

**ఆయన అవినీతి చిట్టా ఇలా....**

లంచం ఇవ్వలేదని 7నెలలుగా హాస్టల్ వర్కర్ అయిన రాములు నాయక్, గురవయ్య కు జీతాలు అడ్డుకున్నారు. వారికి జీతాలు రాక, అప్పులు చేసి కటిక పేదరికాన్ని అనుభవిస్తున్నారు. కావాలనే జీతాలు పెట్టేటప్పుడు తప్పులు సమోదు చేసి అడ్డుకున్నారు, దానిని సరిచేయడానికి 1రోజు చాలు, 7 నెలల అయినా సరిచేయలేదంటే దానికి గల కారణం ఉద్దేశ్య పూర్వకమే... పిల్లలు చేరకపోయినా 70 మంది పిల్లలు ఉన్నట్లు పేర్లు రాయాల్సిందే. ఆ మెస్ బిల్లుల్లో 70 శాతం వాటా ఇవ్వాలనే నిబంధన పెట్టారు. వారు హాస్టల్ సమీపంలోని విద్యార్థులైనా సరే చేర్చారు. ఇది హాస్టల్ నిబంధనలకు విరుద్ధం. వీరు రాత్రికి ఒక్కరూ కూడా వుండరు. (ఉదా... సీఎస్‌పురం బాలుర హాస్టల్, క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తే ఇంకా వస్తాయి) మెనూ అమలు చేయకపోయినా, విధులకు హాజరు కాకపోయినా పర్వాలేదు నిత్యం ఈయన చుట్టూ తిరిగితే చాలు అదే డ్యూటీ. గతంలో 4 హాస్టల్స్ ను తనిఖీ చేసి ఆధారాలతో నిరూపించాము, సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కాకుండా సమస్యలు వస్తె పైఅధికారుల పేర్లు చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నారు ఇది సదవకాశంగా భావిస్తున్నాడు. (వీటిపై అర్జీలు కూడా పెట్టాము, **మెమోలు ఇచ్చారు అయినా మార్పు రాలేదు)**

**లైంగిక వేధింపులకు సంబంధించి**

సీఎస్ పురం బీసీ బాలుర హాస్టల్లో వర్కర్ గా పనిచేస్తున్న ఎస్టీ కులానికి సంబంధించి, ఒంటరి మహిళా వర్కర్‌ను వార్డెన్ చెన్నయ్య లైంగికంగా వేధిస్తుంటే నన్ను వార్డెన్ బారి నుండి కాపాడండి అని జబ్బార్‌కు తెలిపిన పాపానికి సర్దుకుపో అని చెప్పాడు, తర్వాత కూడా వేధింపులు ఆగకపోతే తప్పనిసరి పరిస్థితుల్లో ఎస్ఎఫ్ఐ నాయకుల సహకారంతో జిల్లా అధికారి వద్దకు పోగా వేరే హాస్టల్‌కు మార్పు చేసారు. (ఆ వర్కర్ జిల్లా అధికారికి అర్జీ పెట్టింది). సీఎస్‌పురం బీసీ బాలుర హాస్టల్ నిర్వహణ సమస్యపై ఎస్ఎఫ్ఐ నాయకులు జిల్లా అధికారికి రాత పూర్వకంగా మెనూ అమలు కాకపోవడం, అర్హత లేని విద్యార్థులను రాసుకోవడం, వార్డెన్ సక్రమంగా విధులు హాజరు కాకపోవడం, మహిళ వర్కర్ పై లైంగిక వేధింపులకు పాల్పడటం వర్కర్ విధులకు హాజరైనా కానట్టు హాజరువేయడం వంటి సమస్యలపై అర్జి ఇవ్వగా (ఫోటో ఆధారంతో సహా ఇచ్చాము, పత్రికల్లో కూడా వచ్చింది) పరిశీలనాధికారిగా జబ్బార్ సరైన రీతిలో విచారణ చేయలేదు. హాస్టల్ కు సంబంధం లేని విద్యార్థులను హాస్టల్లో కూర్చోపెట్టి విచారణ చేసినట్టు ఫోటో తీసి పంపారు. (ఆ ఫోటోలోని విద్యార్థులపై విచారణ చేయండి). వర్కర్లు ఖర్చు పెట్టి విద్యార్థులకు వండి పెట్టమని వింత నిర్ణయం చేసారు. హాజరు, ఇంటివద్దకు దూరం, వార్డెన్ హాజరు వంటి వాటిపై విచారణ లేకుండా సరిచేశారు.

**వింత వైఖరులు :** రోజు వారీగా హాస్టల్లో మెనూ అమలు జరుగుతున్న తీరుపై పర్యవేక్షణ లేదు. మెనూ అమలు, సమాచారం కోసం ఏర్పాటు చేసిన వాట్సాప్ గ్రూప్ ను కూడా ఉపయోగించుకోవటం లేదు, ఎవరైనా ఫోటోలు పెడితే, పెట్టవద్దు అని తెలిపే వింత వైఖరి. పిల్లలకు బాగా అన్నం పెడితే మీకు గోల్డ్ మెడల్ వస్తుందా అని వార్డెన్ లను ఎగతాళి చేస్తారు. (వాట్సాప్ గ్రూప్ పరిశీలించండి). పై సమస్యలన్నీ తన పరిధిలో జరుగుతున్నా జిల్లా అధికారులు మెమో జారీచేయడం వాటికి ఏదో ఒక సమాధానం రాసిస్తే అంతటితో ఆ సమస్య ముగుస్తుంది. మెమో అంటే భయం లేకుండా పోయింది.

పశ్చిమ ప్రకాశం పరిధిలోని బీసీ హాస్టళ్ల పరిరక్షణ కోసం ఇన్ని బలహీనతలు కలిగిన ఏబీసీడబ్ల్యూపై చర్యలు తీసుకోవాలని, జిల్లా స్థాయి అధికారులతో సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఒంగోలు నగర కార్యదర్శి బండి వీరాస్వామి, విజయ్, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల నిరసన








(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 18)

కంభం మండల భవననిర్మాణ కార్మికులు జిల్లా సి ఐ టి యు నాయకులు కలిసి కంభం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సి ఐ టి యు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ కొన్ని నెలల నుంచి ఇసుక లేక భవననిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టిపట్టనట్లు వ్యవహరిస్తుందని జీవో 1214 రద్దుచేసి భవననిర్మాణ సంక్షేమబోర్డు కార్యకలాపాలు పునరుద్దరించాలని, గుర్తింపు కార్డులు కార్మికులకు అందరికి ఇవ్వాలనీ, ఉన్నకార్డులు రెన్యూవల్ చేయాలనీ, పెండింగ్ క్లయిమ్స్ నిధులు మంజూరు చేయాలనీ, కొత్త క్లయిమ్స్ అర్జీలు తీసుకొని వెంటనే పరిష్కరించాలని, దారి మల్లించిన రెండువేల కోట్ల రూపాయల నిధులను తిరిగి జమచేయాలనీ, ఆ నిధులను కార్మికుల సంక్షేమానికి ఉపయోగించాలని, కార్మికుల నైపుణ్యానికి శిక్షణ ఇవ్వాలనీ, కంభం పట్టణంలో ఇసుక స్టాక్ పాయింట్ పెట్టాలని కోరుతూ కంభం మండల భవననిర్మాణ కార్మికులు సినిమాహాలు సెంటర్ నందుగల కమిటీ ఆఫీసు నుండి వై జన్షన్ మీదుగా లేబర్ ఆఫీస్ దగ్గరికి వెళ్లి లేబర్ ఆఫీసులో అర్జీ ఇచ్చి అక్కడినుండి సినిమాహాలు సెంటర్ మీదుగా ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయం దగ్గరికి వెళ్లి తహసీల్దార్ కి అర్జీ ఇచ్చి మా సమస్యలు రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లాలని, ప్రభుత్వాలు మారుతున్నాయి కాని మా కార్మికుల బ్రతుకులు మారడం లేదని రాష్ట్ర ప్రభుత్వం ఇలాగే మొండిగా వ్యవహరిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు కొనసాగిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, కంభం మండల సి ఐ టి యు కన్వీనర్ షేక్. అన్వార్ బాషా, భవననిర్మాణ కార్మికసంఘం కంభం మండల అధ్యక్షులు బాల్లారపు రోశయ్య, కంభం మండల భవననిర్మాణ కార్మిక సంఘం, సిఐటియు ప్రధాన కార్యదర్శి షేక్ ఖాజావలి, కోశాధికారి నాగేళ్ల జర్మియా, గౌరవ అధ్యక్షులు సయ్యద్, కొత్తూరు,ఉపాధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా, సిద్ధారెడ్డి, సహాయ కార్యదర్శులు పిక్కిలి వెంకటేశ్వర్లు, అవ్వారి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు, భవననిర్మాణ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్‌కు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డికి దాతల విరాళం



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 18)

గిద్దలూరు పట్టణంలో ప్రారంభం కానున్న అన్న క్యాంటీన్ నిర్వహణకు దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందిస్తున్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి దాతలు చెక్కులు అందచేశారు. కంభం పట్టణానికి చెందిన ఆరే బ్రహ్మయ్య రూ.10,116, బిజ్జాల కిషోర్ రూ.10,116, కొమరోలు మండలం, గొనెపల్లె గ్రామానికి చెందిన ఏలూరి రమణయ్య రూ.10, 116, గిద్దలూరు ప్రభుత్వ వైదశాలలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఆదాం రూ.15,000 వెరసి రూ.45,348ల నగదును చెక్కు ద్వారా అందచేశారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్‌కు విరాళాలు అందచేసిన దాతలను ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొత్తపల్లె శ్రీనివాసులు, గోనా చెన్నకేశవులు, కటికల భాస్కర్, అంకయ్య గౌడ్, పాల్వాయి మురళీ, రాజు, శేఖర్, గోడి ఓబుల్ రెడ్డి, గంటా కృష్ణా రెడ్డి, బొమ్మరిల్లు శేఖర్, పిడతల శ్రీనివాసరెడ్డి, నల్లబోతుల శ్రీనివాసులు, యామా సంజయ్, వినోద్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# దళితులు, గిరిజనుల గురుకుల పాఠశాలను సందర్శించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 18)

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్, అక్కచెరువుపాడులో ముస్లిం మైనారిటీ, దళితుల, గిరిజనుల గురుకుల పాఠశాలను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సందర్శించారు. 2014 నుంచి 2019 తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆ నాటి మంత్రి పొంగూరు నారాయణ, ఆ నాటి మేయర్ అబ్దుల్ అజీజ్ ఒక మంచి ఆలోచన చేసి ఈ ముస్లిం మైనారిటీ, దళితుల, గిరిజనుల గురుకుల పాఠశాల కోసం 15 కోట్లు నిధులు మంజూరు చేసారు. దాదాపు 80% పనులు కూడా పూర్తయ్యాయి. 2019 నుంచి 2024 దాకా ఈ ఐదేళ్ల వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఒక్క అడుగు ముందుకు పడలేదు. ఆ నాడు నేను శాసనసభ్యుడిగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని అభ్యర్థించా. జగన్ మోహన్ రెడ్డి సంతకం పెట్టినా ఆ సంతకం కాయితాలకే పరిమితం అయ్యింది తప్ప ఎక్కడాకుడా నిధులు రాలేదు. నాడు నారా లోకేష్ గారు ప్రజాగళం పాదయాత్రకు వస్తే బహిరంగంగా చెప్పినమాట తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చిన మూడు నెలల్లో తాత్కాలిక పనులు పూర్తి చేసి ముస్లిం మైనారిటీ, దళితుల, గిరిజనుల పిల్లలు ఆటో నగర్ షెడ్లలో ఇబ్బందులు పడకుండా ఇక్కడికి మారుస్తామని మాట చెప్పారు. చెప్పినమాటకు కట్టుబడి నారా లోకేష్ గారు 254 మంది పిల్లలను కొత్త భవనంలోని మార్చారు. పై కార్యక్రమంలో 30, 31వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురం జిల్లా ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే కందుల







(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, సెప్టెంబర్ 18)
మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి బుధ'వరం మార్కాపురం పట్టణంలోని జిల్లా ఆసుపత్రిని సందర్శించి హాస్పిటల్లో ప్రతి విభాగాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా తన కాలికి ఎక్స్‌రే తీయించుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి విభాగంలో రోగులకు అందుతున్న సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్పిటల్ స్టాఫ్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ కమిటీ సభ్యులైన సూర పరమేశ్వర్‌రెడ్డి, కాకర్ల శ్రీనివాసులు, చెక్కా మధుసూదన్ రావు, పిల్లేబోయిన పద్మావతి ని హాస్పటల్ స్టాఫ్‌కు పరిచయం చేశారు. ఈ సందర్భంగా స్టాఫ్ తో మాట్లాడుతూ హాస్పిటల్‌కు వచ్చే రోగులకు ప్రతి విభాగంలో స్టాఫ్ అంకితభావంతో సేవలందించాలని త్వరలో హాస్పిటల్‌కు కావలసిన అన్ని సౌకర్యాలు సమకూరుస్తామని , వచ్చే నెలలో తిరిగి ప్రతి విభాగంతో సమావేశం అవుతారు అని అప్పటికన్నా చిన్న చిన్న లోపాలు ఉంటే సరి చేసుకోవాలని హాస్పిటల్ స్టాఫ్ సూచించారు. ఈ



కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇన్‌చార్జి కందుల రామిరెడ్డి, హాస్పిటల్ స్టాఫ్, అధికారులు పాల్గొన్నారు.



## పారిశుధ్య కార్మికులకు ప్రథమ చికిత్సపై శిక్షణ





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 18)
ప్రథమ చికిత్సపై పారిశుధ్య కార్మికులు అవగాహన కలిగి ఉండాలని మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ తెలిపారు. కనిగిరి మున్సిపాలిటీ సమావేశం హాల్ లో బుధవారం పారిశుధ్య కార్మికులకు ప్రథమ చికిత్సపై శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రథమ చికిత్స చేసే సమయంలో వ్యక్తిగత భద్రత పాటిస్తూ, ఇతరులకు చికిత్స చేయాలన్నారు. ప్రభుత్వ పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ప్రియర్ష నందా కార్మికులకు ప్రథమ చికిత్స విధానాలపై శిక్షణ ఇచ్చారు. వైద్యశాలకు చేరుకునేలోపు ప్రథమ చికిత్స చేయడం వల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రదీప్, హెల్త్ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు, మెప్మా సిఎమ్ఎమ్ రఘు, శానిటరీ కార్యదర్శులు రమణారెడ్డి, పవన్, రాజశేఖర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత పై స్వచ్ఛత పరుగుతో అవగాహన





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 18)
స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం పురపాలక శాఖ,కనిగిరి మున్సిపాలిటీ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కమిషనర్ డానియేల్ జోసఫ్ అధ్యక్షతన కనిగిరి పట్టణంలోని గార్లపేట బస్టాండ్ విజేత కాలేజీ నుంచి ఐస్పాల్ సెంటర్, ఎమ్మెస్సార్ రోడ్ వైయస్సార్ రోడ్డు, పామూరు బస్టాండ్ మీదగా ఒంగోలు బస్టాండు మున్సిపల్ ఆఫీస్ వరకు "స్వభావ్ స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛత" అనే నినాదంతో 2కె స్వచ్ఛత పరుగు నిర్వహించారు. అలాగే బ్లీచింగ్ చల్లించుట,మురుగు కాలువలలో దోమల నివారణ మందులు పిచికారి చేయుట, నీరు నిలిచిపోయే ప్రదేశాలను శుభ్రపరచడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్, కమిషనర్ మాట్లాడుతూ చేతులు కడుక్కోవడం, పళ్ళు తోముకోవడం వంటి వ్యక్తిగత పరిశుభ్రతకు సంబంధించిన అలవాట్లను మనం తప్పనిసరిగా పాటించాలన్నారు. ఇది బాక్టీరియా, వైరస్లు, అనారోగ్యాలను దూరంగా ఉంచడంలో సహాయపడుతుందని తెలిపారు.అలాగే, చెత్త వేయకుండా, ఇతరులను చెత్త వేయనివ్వకుండా మనం పరిశుభ్రతను కాపాడుకోవ చ్చునని మనం చెత్తను అక్కడక్కడ వేయకూడదని అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ఏఈ కోటేశ్వరరావు,హెల్త్ ఇన్స్పెక్టర్ చిన్నకేశవులు, సచివాలయం శానిటరీ కార్యదర్శులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు,విజేత జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అరుణోదర్, జివిస్ అండ్ జిడి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది విజేత జూనియర్ కళాశాల విద్యార్థులు, సచివాలయ

## పరిశుద్ధమైన నీరు ఆరోగ్యానికి మేలు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 18)
అన్ని రకాల జీవరాశులకు నీరు చాలా అవసరం కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. ప్రపంచ నీటి పరవేక్షణ దినోత్సవం సందర్భంగా బుధవారం కనిగిరి మున్సిపాలిటీ కార్యాలయం నందు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా నీటి పర్యవేక్షణ, నీటి వనరులను రక్షించడంలో ప్రజల ప్రమేయాన్ని ప్రోత్సహించడానికి, 2003 నుంచి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 18న ప్రపంచ నీటి పర్యవేక్షణ దినోత్సవాన్ని జరుపుకుంటారని నీరు పరిశుభ్రంగా ఉంచుకుంటూ, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్న ఉద్దేశ్యంతో ఈ దినోత్సవం జరుపబడుతుందని తెలిపారు. నీటిని వృథా చేస్తే మిగిలేది కన్నీరేనని మానవాళి మనుగడ కొనసాగి భవిష్యత్ తరాలు భద్రంగా ఉండాలంటే నీటిని జాగ్రత్తగా వాడుకుందామని అవగాహన కలిగించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రియర్ష నందా, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు, పురపాలక శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక కొరతను తీర్చాలి

### సిఐటియు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 18)
ఇసుక సరఫరాలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యంతో భవన నిర్మాణ కార్మికుల ఉపాధికి ఎసరు వచ్చిందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యం.రమేష్ అన్నారు. బుధవారం ఇసుకను సరఫరా ఆంక్షలు ఎత్తివేయాలని పొదిలి తహశీల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా జరిగింది. ఈ ధర్నాలో రమేష్ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే ఇసుక పాలసీని సమీక్షించి ఉచితంగా సరఫరా చేస్తామని వాగ్ధానం చేసిన కూటమి ప్రభుత్వం నేడు ఇసుకపై పలు ఆంక్షలు విధించిందన్నారు. ఇసుక కొద్దిగా దొరికినా టన్ను రూ. 2000వేలు ధర పలకడం, నాణ్యత లేకపోవడంతో ఇంటి యజమానులు నిర్మాణాలు ఆపి వేస్తున్నారన్నారు. సరిపడినంత ఇసుక లేకపోవడంతో నిర్మాణ రంగంపై ఆధారపడిన 53రకాల పనులు చేసే లక్షలాది కార్మికులు కుటుంబాలు వీధులపాలయ్యారన్నారు. ప్రభుత్వం తక్షణం ఇసుకను సరఫరా చేయాలని, నియోజకవర్గ కేంద్రాల్లో స్టాక్ పాయింట్స్ పెట్టాలని డిమాండ్ చేసారు. ఎన్నికలలో హామి ఇచ్చిన మేరకు మెమో 1214ని రద్దుచేసి భవన నిర్మాణ సంక్షేమ బోర్డు కార్యకలాపాలను పునరుద్ధరించాలని అన్నారు. కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, వివాహ కానుక, ప్రసవ సహాయం, ప్రమాద బీమా, స్కాలర్షిప్ పథకాలను అర్హులందరికి ఇవ్వాలని,అందుకవసరమైన నిధులను మంజూరు చేయాలన్నారు. ఇతర పథకాలకు మళ్ళించిన 2000కోట్లు బోర్డు నిధులను తిరిగి జమచేసి కార్మికులు సంక్షేమానికి ఉపయోగించాలని, నిర్మాణాలపై సెస్ విధిగా వసూలు చేయాలన్నారు. అనంతరం జూనియర్ అసిస్టెంట్‌కి వినీల్ పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు యస్.కె.మస్తాన్ వలి,ఎ.పాపారావు,యస్.వెంకట నరసయ్య, ఆర్.తిరుపతయ్య, బి.సుబ్బయ్య, కొండయ్యలు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే దామచర్ల





(షణ్ముఖ వెలుగు, విజయవాడ, సెప్టెంబర్ 18)
మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ నందు ఏర్పాటు చేసిన ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల సమావేశంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌ను, మంత్రి నారా లోకేష్‌ని కలిసి జిల్లా, నియోజకవర్గంలోని ప్రతిపాదనలు, సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.

## కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులకు అవగాహన సదస్సు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 18)
స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమమును ఉద్దేశించి కమిషనర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చిన్నప్పటి నుండే పిల్లలు క్రమశిక్షణతో ఉండాలని ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా చూడాలని తెలియజేశారు చెత్తను మూడు బుట్టలతో వేరు చేయాలని తడి చెత్త, పొడి చెత్త , హానికరమైన చెత్తగా విభజించి చెత్త తీసుకొని వెళ్లే వారికి అందజేయాలని తెలియజేశారు. చెత్తను విభజించడంలో రెడ్యూస్, రీయూస్, రీసైకిల్ అని ఆర్ఆర్ అనే విధానాన్ని పాటించాలని తెలియజేశారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొనడం వలన మన ఇల్లు, మన ఆరోగ్యం, మన సమాజం బాగుంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ గారితో పాటు కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ మనీష్ కుమార్ , మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ మనోహర్ రెడ్డి , డిఈఈ పద్మజ, శానిటరీ సూపర్వైజర్ పిచ్చయ్య, కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలిసిన ఎమ్మెల్యేలు అశోక్‌రెడ్డి, దామచర్ల



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 18)
మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్డీయే కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి నియోజకవర్గంలోని పలు అంశాలను బాబు దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం పంచాయతీ రాజ్ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌ని కలిసి నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లోని పలు సమస్యలను వారికీ విన్నవించి గ్రామాల అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి తన తోడ్పాటును అందిస్తానని హామీ ఇచ్చారు.

# హాస్టల్ విద్యార్థులకు మెరుగైన సేవలు అందించాలి








కలెక్టర్ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 18)

హాస్టల్ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా చెప్పారు. బుధవారం ఆమె చీమకుర్తిలోని ప్రభుత్వ బాలికల సాంఘిక సంక్షేమ హాస్టల్ను సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాలు, వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంగణం మొత్తం కలెక్టర్ పరిశీలించారు. ఈ ప్రాంగణంలో అదనపు గదులను నిర్మించడానికి రూ. 2 కోట్ల డి.ఎమ్.ఎఫ్. విధులను కలెక్టర్ ఇటీవల మంజూరు చేశారు. ప్రస్తుతం ఈ హాస్టల్లో 213 మంది విద్యార్థినులు ఉన్నారు. దీనికి సమీపంలోనే బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉండడంతో ఈ హాస్టల్లో చేరుతున్న విద్యార్థినుల సంఖ్య పెరుగుతున్నట్లు అధికారులు ఇటీవల ఆమెకు వివరించారు. ఈ నేపథ్యంలో బుధవారం ఈ హాస్టల్ను కలెక్టర్ సందర్శించి అదనపు గదుల నిర్మాణంపై అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. హాస్టల్ లో అవసరమైన పూర్తి సదుపాయాలు కల్పిస్తామని, విద్యాభ్యాసంపైన మరింత శ్రద్ధ పెట్టాలని విద్యార్థినులకు కూడా ఆమె సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, ఏ.ఎస్.డబ్ల్యు.ఓ. దానయ్య, వార్డెన్ అరుణ, తదితరులు ఉన్నారు.

**కారుమంచి మేజర్ పరిశీలన**

చీమకుర్తిలో చెబ్బతిన్న కారుమంచి మేజర్ కాలువను కూడా కలెక్టర్ పరిశీ లించారు. కాలువ మార్గాన్ని మళ్లించడం ద్వారా కేవలం తాగునీటికి మాత్రమే నీళ్లు అందుతున్నాయని, పూర్తి స్థాయిలో ఈ కాలువను పునరుద్ధరించి సాగుకు కూడా వీళ్లు ఇవ్వాలని రైతులు కోరిన నేపద్యంలో కలెక్టర్ ఈ కాలువను పరిశీలించారు. కాగా, 16 వేల ఎకరాలకు నీరు అందించే ఈ కాలువ ద్వారా 136 క్యూసెక్కుల నీళ్లు వెళ్లేలా పునరుద్ధరించడానికి రూ.2.62 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని ఇరిగేషన్ అధికారులు ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకట ఇరిగేషన్ ఎస్.ఈ మురళీమోహన్, మైన్స్ డి.డి. జగన్నాధరావు, ఎం.పి.డి.ఓ. రాఘవేంద్ర, తహశీల్దార్ బ్రహ్మయ్య, ఇతర అధికారులు ఉన్నారు.

**మెరుగైన సేవలు అందించాలి**

చీమకుర్తిలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా కలెక్టర్ సందర్శించారు. రికార్డులను తనిఖీ చేసి అన్ని వార్డులను పరిశీలించారు. రోగులతో ప్రత్యేకంగా మాట్లాడారు. వైద్య సేవలు అందుతున్న తీరు, డాక్టర్ల ప్రవర్తన గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ అసుపత్రిలో పోస్టు మార్ధం గది నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని పరిశీలించి సంబంధిత ప్రతిపాదనలపై వైద్యులతో ఆమె చర్చించారు.

## వెంకటకృష్ణారావు ప్రత్యేక అభినందనలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 18)

ఆదివారం పొదిలి పట్టణంలోని ఎన్జీవో భవనంలో జరిగిన గాండ్ల సామాజిక వర్గ ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారం, ఎజిటియుపిఎస్ కార్యవర్గ సమావేశ కార్యక్రమాలకు తగిన ఏర్పాట్లు చేసి బంధుమిత్రులు , తన సొంత సామాజిక వర్గంతో అభినందనలు పొందదం కృష్ణారావు యొక్క ప్రత్యేకతని ప్రకాశం జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి, ఏజిటియుపిఎస్ స్ రాష్ట్ర అధ్యక్షులు వాకాటి హరికృష్ణ, అభినందనలు తెలిపారు. ప్రకాశం జిల్లా గాండ్ల సామాజిక నాయకులు చిట్టెంశెట్టి వెంకట సుబ్బారావు, అనూష వరికుంట్ల వెంకటేశ్వర్లు, కొత్తమద్ది సురేష్, బట్టు పిచ్చయ్య, బట్టు రామారావు,ఏరువ వెంకటరామయ్య, సూరం రాఘవీణ, గుంటక రామలక్ష్మి, జమ్ములదిన్నె శేషయ్య, దాసరి నాగరాజు, భీమవరపు సహదేవుడు,ముత్యాలపాటి వెంకటేశ్వర్లు, గుంటిక శ్రీను, దాసరి లక్ష్మి, అంజమ్మ, బూదాటి సత్యం, వెంకటకృష్ణారావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## జర్నలిస్టు సమస్యలపై పోరాటాలకు సిద్ధం కండి

రాష్ట్ర కన్వీనర్ మేకపాటి మాల్యాద్రి పిలుపు




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 18)

జిల్లాలో జర్నలిస్టు సమస్యలపై పోరాటాలకు సిద్ధం కండి అని ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ మేకపాటి మాల్యాద్రి పేర్కొన్నారు. మంగళవారం నెల్లూరు నగరంలోని టౌన్ హాల్లో ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఉడత రామకృష్ణ అధ్యక్షతన జిల్లా నాలుగవ మహాసభ అట్టహాసంగా సాగింది. ఈ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఏపీ ఈజేయూ రాష్ట్ర కన్వీనర్ మేకపాటి మాల్యాద్రి మాట్లాడుతూ ఇకనుంచి జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు .జర్నలిస్టులకు ఇంటి నివేశక స్థలాలు అక్రిడేషన్లు హెల్త్ కార్డులపై రాష్ట్రవ్యాప్తంగా రాజీలేని పోరాటం చేస్తామని పేర్కొన్నారు .త్వరలోనే అన్ని జిల్లాలకు నూతన కమిటీలు ప్రకటిస్తామని తెలిపారు. జర్నలిజంలో 20 సంవత్సరములు పనిచేసిన జర్నలిస్టుకు పదివేల రూపాయలు పెన్షన్ స్కీమ్ ప్రభుత్వం ఇచ్చే విధంగా జీవో తీసుకు తీసుకురావాలి . అదేవిధంగా చనిపోయిన జర్నలిస్టు కుటుంబానికి 10 లక్షల రూపాయలు చెల్లించే విధంగా జీవో తీసుకురావాలంటే జర్నలిస్టులు అందరూ పోరాటాలకు సిద్ధం కావాలి. పలు రాష్ట్రాల్లో పెన్షన్ స్కీము, చనిపోయిన జర్నలిస్టు కుటుంబానికి ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వమే చెల్లిస్తుంది. మన రాష్ట్రంలో జర్నలిస్టులకు ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదు కాబట్టి జర్నలిస్టు సంఘాలు పోరాటాలకు సిద్ధం కండి పిలుపునిచ్చారు.

## ఉస్తేలా వారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కటికల



(షణ్ముఖ వెలుగు, వెలుగండ్ల, సెప్టెంబర్ 18)

ఉస్తేలా శ్రీను నూతన గృహప్రవేశ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ వైసీపీ నాయకులు కటికల వెంకటరత్నం పాల్గొన్నారు నూతన గృహప్రవేశం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో గుడిపాటిపల్లి ఎంపీటీసీ పాప బత్తిని నాగేశ్వరరావు, వెలిగండ్ల మండల వైసీపీ నాయకులు దమ్ము కేశవులు, కనిగిరి నియోజకవర్గం లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దమ్ము వెంకటేష్ ఏరువారిపల్లి సర్పంచ్ దమ్ము వెంకటయ్య, దళిత హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు గోన దానయ్య, వార్డు సభ్యులు కటికల అశోక్, గోన వినోద్, కాకర్ల కిరణ్, శ్రీరామ్ డిక్షన్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తుల కన్నా ఆరోగ్యం మిన్న

ఒంగోలు డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు

సూర్య శ్రీ దివ్యంగుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

రంగారాయుడు చెరువుకట్ట పైన ఆధునికరించిన స్టేజి ప్రారంభించిన డీఎస్పీ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 18)

ఆస్తుల కన్నా ఆరోగ్యం ముఖ్యమని ఆరోగ్యం లేకపోతే ఎంత ధనం ఉన్నా నిష్ప్రయోజనమని ఒంగోలు డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు అన్నారు. ఒంగోలు రంగారాయుడు చెరువు కట్టపై వాకర్స్ కోసం ఏర్పాటుచేసిన అరుగును సూర్యశ్రీ దివ్యాంగులు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ గతంలో ఏర్పాటు చేశారు. అయితే అది కొన్నాళ్లుగా శిథిలావస్థకు చేరి ఉపయోగకరం ఇంకా లేకపోవటంతో ప్రవాస భారతీయుడు ఘట్టమనేని కార్తీక్ వారి తండ్రి కృష్ణారావు జ్ఞాపకార్థం వారి ఆర్థిక సాయంతో అరుగును మళ్లీ ఉపయోగంలోకి తీసుకువచ్చారు. స్టేజిని డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రతిరోజు ఒక గంటపాటు వాకింగ్ చేసిన అనంతరం అరగంట పాటు వ్యాయామం చేసినట్లయితే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని వ్యాయామానికి ఈ అరుగు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు షేక్ సర్దార్ షహనాజ్ దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ట్రస్టు వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ లక్ష రూపాయల తో అరుగును గ్రానైట్తో ఆధునికరించామని వాకర్స్ వ్యాయామం చేసుకొనుటకు అనువుగా ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ సలహాదారులు మండవ సుబ్బారావు, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు తమ్మిశెట్టి రమాదేవి, మేడిశెట్టి సుబ్బారావు, కిరణ్, జనసేన శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు పార్లమెంట్ ఇన్చార్జిగా ఆదాల

సర్వత్ర హర్షం వ్యక్తం చేసిన

వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

జిల్లాలో వైసీపీ బలోపేతానికి కృషి చేస్తామన్న ఆదాల



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 18)

నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జ్ గా మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిని వైసీపీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారికంగా నియమించారు. ఈ మేరకు తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం అనంతరం నియామకాన్ని ప్రకటించారు. నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జిగా మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డిని నియమించడం పట్ల జిల్లాలోని అన్ని నియోజకవర్గాలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆదాల అభిమానులు సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. నెల్లూరు ఎంపీ నియోజకవర్గం ఇన్చార్జిగా తనకు బాధ్యతలు అప్పగించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాన్ని, జిల్లాలో వైసీపీ పూర్వ వైభవానికి తన వంతు కృషి చేస్తానని మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.

## జిల్లాలో పలు బీచ్లలో తీర పరిశుభ్రత



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 18)

జాతీయ బీచ్ లోతీరా పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా నెల్లూరు జిల్లాలో 8 బీచ్లో తీర పరి శుభ్రత కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మత్స్యకార సంక్షేమ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు లక్ష్మణరావు తెలిపారు. బుధవారం నెల్లూరు ప్రెస్ క్లబ్లో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమితి, ఇన్కెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెరైన్, రెవిన్యూ, ఫారెస్ట్ , డిపార్ట్మెంట్లు పాల్గొంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క మత్స్యకారుడు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. విలేకరుల సమావేశంలో చంచం గారి రమేష్, వికాస్, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టిన పంచాయతీ కార్యదర్శి సింగంపల్లి




(షణ్ముఖ వెలుగు, సీఎస్పురం, సెప్టెంబర్ 18)

స్వచ్ఛ తహి సేవలో భాగంగా చంద్రశేఖరపురం పంచాయతీలో పారిశుధ్య కార్యక్రమాలు పంచాయతీ కార్యదర్శి సింగంపల్లి రాంప్రసాద్ చేపట్టారు, బుధవారం గ్రామపంచాయతీ పరిధిలోని వాటిలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. మురుగు నీరు ఉన్న ప్రాంతాలను గుర్తించి మురికి నీటిని పరిస్థితి కార్మికులచే తొలగింప చేశారు. సందు గడ్డ ప్రాంతంలో మురుగునీటినీ తొలగించి బ్లీచింగ్, సున్నం చల్లారు, రోడ్డు వెంట ఉన్న చెత్త చేదారాన్ని తొలగించారు, ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సింగంపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య కార్యక్రమాలకు ప్రజలు సహకారం అందించాలని ఆయన కోరారు. రోడ్డు మీద చెత్త వేయకుండా ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. కాలువల్లో చెత్త వేయకుండా ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. పంచాయతీ అభివృద్ధికి ప్రజలు సహకార అందించాలని రాంప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని క్రాకర్స్ సీజ్ చేసిన పోలీసులు

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 18)

గిద్దలూరు మండలం కెఎస్ పల్లె గ్రామంలో నిరంజన్ ఇంట్లో లైసెన్సు లేకుండా సుమారు 10000 ఫైర్ క్రాకేర్స్ (టపాసులు) ఉన్నాయి. అర్బన్ సిఐ కె సురేష్కుమార్ వాటిని స్వాధీనపరుసుకొని అతని పైన కేసు నమోదు చేసిన గిద్దలూరు సిఐ సురేష్. ఈ దాడిలో ఏఎస్ఐ జిలాని మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సోమశిల, కండలేరులో 65 టీఎంసీల నీటి నిల్వ



## శ్రీశైలం నుంచి మరో 15 నుంచి 20 టీఎంసీల కృష్ణా జలాలు
## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 18)**
నెల్లూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జూలై 27వ తేదీ నాటికి సోమశిల జలాశయంలో 9.6 టీఎంసీలు, కండలేరులో 6.19 టీఎంసీల నీటి నిల్వ ఉంది..దాదాపు రెండు జలాశయాలూ డెడ్ స్టోరేజీలో ఉన్నాయి. అప్పటికే శ్రీశైలం జలాశయానికి లక్షలాది క్యూసెక్కుల వరద వస్తోందిఆ రోజే రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు లేఖ రాయడంతో పాటు ఈఎన్సీ వెంకటేశ్వరరావుతో కూడా మాట్లాడాను. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా సోమశిలకు కృష్ణా జలాలు విడుదల చేయాలని కోరాను. ఆ వెంటనే తెల్లారి నుంచి నీటి విడుదల ప్రారంభించారు. మొదట్లో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 40 వేలు క్యూసెక్కులు వదిలినా, రాయమలసీమ అవసరాలు పోను మనకు 10 వేలు క్యూసెక్కులు మాత్రమే వచ్చాయి. ఆ 10 వేల క్యూసెక్కులు సరిపోవని, నీటి విడుదల పరిణామం పెంచాలని కోరానుమన జిల్లాలో సోమశిల, కండలేరు జలాశయాలు 146 టీఎంసీల సామర్థ్యంతో ఉన్నాయి రెండు జలాశయాల కింద 8.50 లక్షల ఆయకట్టు ఉందని నీటి విడుదలను పెంచాలని పదేపదే విన్నవించాను మన అవసరాలను గుర్తించిన అధికారులు 20 వేల క్యూసెక్కులకు కూడా పెంచి ప్రస్తుతం నిలకడగా 14 వేలు క్యూసెక్కులను సోమశిలకు వదులుతున్నారు వాటిలో 10 వేల క్యూసెక్కుల జలాలు కండలేరుకు విడుదలవుతున్నాయి. ప్రస్తుతం సోమశిల జలాశయంలో నీటిమట్టం 51 టీఎంసీలకు చేరుకోగా, కండలేరులోని నీటి నిల్వ 14 టీఎంసీలకు చేరిందిరెండూ జలాశయాల్లో కలిపి 65 టీఎంసీల నీటి నిల్వ ఉంది. శ్రీశైలం నుంచి మరో 15 నుంచి 20 టీఎంసీలు వచ్చే అవకాశం కనిపిస్తోంది..అప్పుడు నీటి నిల్వలు 85 టీఎంసీలకు చేరుతాయి నా అంచనా ప్రకారం మొత్తం 8.50 లక్షల ఎకరాల్లో మొదటి పంటను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండించుకుంటాం. అక్టోబర్, నవంబర్ లో పెన్నానది పరివాహక ప్రాంతాల్లో వర్షం కురిసి వరద వస్తే రెండో పంటకు కూడా ఇబ్బందులు ఉండవుప్రజాప్రతినిధులందరం సమన్వయంతో పనిచేయడంతో పాటు ఎప్పటికప్పుడు సమీక్షల ద్వారా వాటర్ మేనేజ్మెంట్ చేసి రైతులకు అండగా నిలుస్తాం. వ్యవసాయ సీజన్ దగ్గరపడుతున్న నేపథ్యంలో ఓ అండ్ ఎం పనులను త్వరితగతిన చేపట్టాలని నిన్ననే మంత్రి రామానాయుడిని కోరాను. సానుకూలంగా స్పందించారు నీటిపారుదలలో ఎంతో కీలకమైన ఓ అండ్ ఎం పనుల్లో ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకుండా చూస్తాంగత ప్రభుత్వంలో మాదిరిగా 1.05 లక్షల ఎకరాలకు 40 టీఎంసీలు విడుదల చేయించి, 30 టీఎంసీలను బురదలో కలిపే పరిస్థితులను మాత్రం పునరావృతం కానీయబోము అప్పట్లో పనులు చేయకుండానే చేసినట్లు చూపి వందల కోట్లు తినేయడంతో మొన్న తొలికారు సీజన్ లో 3 లక్షల ఎకరాల్లో పంట లేకుండా పోయింది. అగ్రికల్చర్ మినిస్టర్ జిల్లా మంత్రి, ఇరిగేషన్ మినిస్టర్ ఇన్ చార్జి మంత్రిగా ఉన్నా ఒక్క సమీక్ష నిర్వహించిన పాపాన పోలేదుఒకరేమో కలెక్షన్లు, మరొకరేమో రికార్డింగ్ డాన్సులకు పరిమితమయ్యారు ఏడాదిలో ఒక్క పంట పండించుకునే రైతులు అది కూడా లేకుండా పొలం బీడు పెట్టుకుంటే వారి పరిస్థితి ఏమిటి. 2018లో నేను వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో సోమశిలలో నీటి నిల్వ 17 టీఎంసీలకు చేరింది. దానికి తోడు వర్షాలు లేవు. అప్పట్లోనూ 48.5 టీఎంసీల కృష్ణాజలాలు తీసుకొచ్చి ఒక్క ఎకరా ఎండకుండా పంటను కాపాడాం రైతులు కష్టపడి పండించిన బీపీటీ ధాన్యంలో విరుగుళ్లు వస్తే చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి బోనస్ ఇప్పించాం. అధికారం ఉన్నా, లేకున్నా రైతులు, వారి ప్రయోజనాలను కాపాడటమే లక్ష్యంగా పనిచేశాం, చేస్తున్నాం గత ఐదేళ్లలో అలాంటి ప్రయత్నం చేసిన ప్రజాప్రతినిధులు కరువయ్యారు. ఎంతసేపటికీ గ్రావెల్, మట్టి, క్వార్ట్జ్, ఇసుక, కలెక్షన్లు తప్ప రైతుల ప్రయోజనాలు వారికి పట్టలేదా అని ప్రశ్నించారు.

## నారా లోకేష్‌కి విరాళాలు అందజేసిన ఎమ్మెల్యే ఇంటూరి



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 18)**
రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడ వరద బాధితుల కోసం, కందుకూరు నియోజకవర్గానికి చెందిన పలువురు దాతలు విరాళంగా ఇచ్చిన రూ.8,11,063లను చెక్కు రూపంలో లోకేష్‌కి అందజేశారు. ఈ సందర్భంగా దాతలను, వారిని ప్రోత్సహించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావును లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు. విపత్తులు వచ్చిన పరిస్థితుల్లో అందరం బాధితుల పక్షాన నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ, చిత్తశుద్ధితో బాధితులకు అన్ని విధాలుగా మేలు చేకూర్చిందని అన్నారు. విరాళాలు ఇచ్చిన ప్రతి దాతకు ప్రభుత్వం తరపున, తన తరపున ధన్యవాదాలు తెలియజేసినట్లు చెప్పాలని నాగేశ్వరరావుకు లోకేష్ సూచించారు. ఇంకా నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపైనా ఇద్దరి మధ్య చర్చ జరిగింది.

## ప్రకాశం జిల్లా సమస్యలపై ముఖ్యమంత్రిని కలసిన మాగుంట



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 18)**
ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి బుధవారం మంగళగిరిలో సి కే కన్వెన్షన్ హాలులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన యన్.డి.ఏ. పార్లమెంటు, శాసనసభా పక్ష సభ్యులతో జరిపిన సమావేశం సందర్భంగా ప్రకాశం జిల్లాలోని సమస్యలైన - ఒంగోలులో విమానాశ్రయం నిర్మాణం, వెలిగొండ ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి, మార్కాపురం జిల్లా ఏర్పాటు, మార్కాపురం మెడికల్ కాలేజి పనులు పూర్తి, బేస్తవారిపేట-ఒంగోలు ఆర్ అండ్ బి రోడ్డును నేషనల్ హైవే నాలు లైన్ల రోడ్డుగా స్తాయి పెంపు, రామతీర్థం జలాశయం మరమ్మతులు, కొత్తపట్నం మండలంలో సూపర్ ఆర్ వో ప్లాంటు ఏర్పాటు, నడికుడి - శ్రీ కాళహస్తి రైల్వే లైను త్వరితగతిన పూర్తి మరియు ఒంగోలులో కొత్త పేపర్ మిల్లు నిర్మాణం గురించి లిఖితపూర్వకంగా తెలియజేసి, వాటిని త్వరితగతిన ఏర్పాటుచేయవలసినదిగా కోరారు. అందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, వాటి పరిష్కారానికి తప్పక చర్యలు తీసుకుంటానని తెలియజేశారు.

## కంభంలో మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభం





**(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 18)**
కంభంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో అండర్ 14, అండర్17 విభాగంలో ఈ నెల 20వ తేదీ వరకు ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి మాల్యాద్రి తెలిపారు. ఖో ఖో, అథ్లెటిక్స్, యోగా,బ్యాడ్మింటన్ మండల స్థాయిలో జరుగుతాయని అన్ని పాఠశాల విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.2011 జనవరి ఒకటవ తేది తర్వాత జన్మించినవారు అండర్ 14 విభాగంలో, 2008 జనవరి ఒకటవ తేది తర్వాత జన్మించినవారు అండర్ 17 విభాగంలో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. పోటీలో పాల్గొనే విద్యార్థులు ధ్రువీకరణ పత్రం ఇతర నిర్ధారణ పత్రాలతో హాజరు కావాలన్నారు.ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలతో సహా గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, కందులపురం సర్పంచ్ బత్తుల తిరుపాలమ్మ,ఎంపీపీ చేగిరెడ్డి తులసమ్మ, జెడ్ పీ టి సి కొత్తపల్లి జ్యోతి, ఎమ్ ఈ ఓ మాల్యాద్రి, మండల హైస్కూల్ పి ఈ టి ఎల్ కోట, పెద్ద నల్లగాల్వ, గర్ల్స్ హైస్కూల్, గవర్నమెంట్ హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరికి ఘన నివాళి



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, సెప్టెంబర్ 18)**
భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ అఖిలభారత కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళు లర్పించినట్లు పార్టీ హనుమంతునిపాడు మండల నాయకులు బడుగు వెంకటేశ్వర్లు తెలిపారు. హనుమంతునిపాడు మండలంలోని వీరా రామపురం గ్రామంలో ఈరోజు జి.నాగయ్య అధ్యక్షతన సీతారాం ఏచూరి సంతాప కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ త్యాగజీవి సుందరయ్య వారసుడుగా భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రముఖ కీలక పాత్ర పోషించినటువంటి నాయకుడిగా కొనియాడారు. అఖిల భారత కార్యదర్శిగా రెండోవ తెలుగు వ్యక్తిగా గత మూడు దఫాలుగా పార్టీ నాయకత్వాన్ని నడిపించాలని గుర్తు చేశారు యూపీఏ ప్రభుత్వ కాలంలో గ్రామీణ పేదలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం సాధించటంలో నవరత్నాలు ప్రైవేటుకలన కాకుండా నిలబెట్టడంలో సమాచార హక్కు చట్టాన్ని సాధించడంలో కీలక భూమిక పోషించారని తెలిపారు నేడు బిజెపి ప్రభుత్వం దూకుడు నా అరికట్టడంలో దేశవ్యాప్తంగా బిజెపి ఆర్ఎస్ఎస్ వీహెచ్పీ వ్యతిరేక పార్టీలను సంస్థలను సంఘాలను ఏకతాటిపై నిలబెట్టి బిజెపిలో సంకీర్ణ ప్రభుత్వానికి కారకుడైన తెలిపినారు దేశ రాజకీయాల్లో కామ్రేడ్ ఏచూరి ఈరోజు మన మధ్య లేకపోవడం ఉద్యమానికి తీరని లోటు అని తెలిపినారు అమరుల ఆశయాలను వారి లక్ష్యాలను సాధించడంలో కామ్రేడ్స్ అందరూ ఆదర్శంగా ముందుకు నడవాలని పిలుపునిచ్చారు ప్రజా సమస్యలపై నికరంగా రాజీలేని పోరాటం చేయడమే సీతారాం ఏచూరి కి కి నిజమైన నివ్వాలని తెలిపినారు మతోన్మాద పోకడలకు వ్యతిరేకంగా సామాజిక అనిచ్చి వేతకు వ్యతిరేకంగా ఏర్పాటు వాదానికి వ్యతిరేకంగా ఐక్య పోరాటాల ద్వారా అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కమిటీ సభ్యులు కే రాబర్ట్, గ్రామ కమిటీ నాయకులు జి నాగయ్య, ఇస్మాయిల్, కే నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వరదబాధితులకు బ్లాక్ పెరల్ గ్రానైట్ క్వారీ అసోసియేషన్
### ప్రతినిధులు రూ.50,50,000 ఆర్థిక సాయం



**(షణ్ముఖ వెలుగు, విజయవాడ, సెప్టెంబర్ 18)**
వరద బాధితులను ఆదుకునేందుకు బ్లాక్ పెరల్ గ్రానైట్ క్వారీ అసోషియేషన్ ప్రతినిధులు ముందుకు వచ్చారు. పల్నాడు, బాపట్లకు చెందిన ఆయా సంస్థల ప్రతినిధులు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌ను రాష్ట్ర సచివాలయం వెలగపూడిలో కలిసి రూ.50,50,000 చెక్కును అందజేశారు. మను గ్రానైట్స్ రూ. 5 లక్షలు, ఏ నరసింహారావు క్వారీ రూ.5 లక్షలు, వీరాంజనేయ క్వారీ రూ.5 లక్షలు, కామేపల్లి ఎక్స్‌పోర్ట్స్ రూ.5 లక్షలు, గగన్ మినరల్స్ రూ.2.5 లక్షలు, సౌదామిని గ్రానైట్స్ రూ.5 లక్షలు, ఇంపీరియల్ గ్రానైట్స్ రూ.4 లక్షలు, గౌతమ్ గ్రానైట్స్ రూ.2 లక్షలు, మధుకాన్ గ్రానైట్స్ రూ.1 లక్ష, శ్రీ విష్ణు గ్రానైట్స్ రూ.1 లక్ష, వీరభద్ర మినరల్స్ ప్రై.లి రూ.5 లక్షలు, మన్నేపల్లి వెంకటరావు రూ.1లక్ష, వీర హనుమాన్ గ్రానైట్స్ రూ. 2 లక్షలు, వీర హనుమాన్ మినరల్స్ రూ.2 లక్షలు, స్వస్తిక్ ఎక్స్ పోర్ట్స్ రూ.2 లక్షలు, కే.బీ రాక్స్ రూ.3 లక్షలు, వీరితో పాటు మరికొందరు దాతలు కూడా సీఎం రిలీఫ్ ఫండ్‌కు చెక్కులను అందించారు. చింతా శ్రీకాంత్ రూ.1 లక్ష, కుర్రవానిపాలెం గ్రామస్థులు రూ.1 లక్ష , అనంత లక్ష్మీ రూ1.87 వేలు, మల్లిపెద్ది హనుమంతరావు రూ.10,116, కొట్టె రవీంద్ర రూ.1లక్ష, జే పంగలూరు వెలుగు సభ్యులు రూ.1,01,116, అద్దంకి ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోషియేషన్ రూ.20,116, కర్రి సత్యనారాయణ ఇంకొల్లు రూ.50 వేలు, దూళిపాళ్ల రాధ మాధవి రామకూరు రూ.1,70,000ల చొప్పున విరాళాలు అందజేశారు.

# ముంబై నటిని ఇబ్బందులకు గురి చేశారు

### దొంగ కేసులు బనాయించాలని జగన్ ప్రభుత్వం కుట్ర చేసింది
### టీడీపీ మహిళా పార్లమెంటు అధ్యక్షురాలు రావుల పద్మజ



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 18)**
ముంబై నటి కాంబందరి జత్వాన్ని గత వైసిపి ప్రభుత్వం ఆమెను 40 రోజులు నిర్బంధించి ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురిచేసి దొంగ కేసులు బనాయించాలని ఇది జగన్ ప్రభుత్వం చేసిన కుట్రని తెలుగుదేశం పార్టీ మహిళా పార్లమెంటు అధ్యక్షురాలు రావుల పద్మజ అన్నారు. నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ది జిందాల్ పరిశ్రమకు చెందిన వ్యక్తి జత్వాన్ని అత్యాచారం చేశారని ఆ కేసు బయట రాకుండా చేసేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ తప్పని పరిస్థితుల్లో ఆమె పెట్టిన కేసును స్వీకరించరని అన్నారు. అయితే ఆమె కేసు పెట్టిందని కోపంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుక్కల విద్యాసాగర్ అనే అతను జత్వాని ఆయన స్థలాన్ని ఫోర్జరీ చేసి కాజేసిందని ఏపీలో కేసు పెట్టి ఆమెను ఏపీలోకి తీసుకొచ్చి అనేక రకాలుగా నిర్బంధించాలని చూశారు అయితే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ కేసులు బయటికి తీసి అందులో ఉన్న ముగ్గురు ఐపిఎస్ ఆఫీసర్లను సస్పెండ్ చేసిందని మనకి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. జత్వానీ కేసులో భయంతోనే.. నీలి మీడియా తప్పుడు రాతలు..నీలి మీడియాలో మహిళలపై కించపరుస్తు తప్పుగా రాయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జత్వాని కేసుకు దేశవ్యాప్త మద్దతు లభిస్తుంది. నీలి మీడియా మాత్రం దోషులను కాపాడేందుకు తప్పుడు రాతలు రాస్తుంది. కుట్రపూరితంగా మహిళలందిరినీ ఇబ్బందులకు గురిచేయాలని చూస్తున్నారు. ఇది వారి దిగజారుడు రాజకీయానికి నిదర్శనం. జగన్ మోహన్ రెడ్డి స్క్రిప్ట్ తోనే జత్వానిపై కేసులు. జత్వానిని, ఆమె తల్లిదండ్రులను దారుణంగా హింసించారు. 151 నుంచి 11కు పడిపోయేసరికి జగన్ రెడ్డి మైండ్ బ్లాక్ అయింది. వైసీపీ ప్రభుత్వంలో లాగా కూటమి ప్రభుత్వంలో చేస్తామంటే కుదరదు. ఎవరిపై అయిన చర్యలు తప్పకుండా తీసుకుంటాం మీడియా సమావేశం సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు నిడమానూరు పావని, పసుపులేటి సునీత, టి. అనంతమ్మ, జనసేన పార్టీ నాయకురాలు ప్రమీల పాల్గొన్నారు.

## వైసీపీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జి బాధ్యతలు
### ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డికి అప్పగింత

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్18):**
తాడేపల్లిలో వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఇతర జిల్లా ముఖ్య నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సమావేశంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జిగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని నియమించారు. గత సంవత్సరం నుంచి చంద్ర శేఖర్ రెడ్డికి ఇప్పటికే జగన్ మోహన్ రెడ్డి అనేక బాధ్యతలు అప్పగించి పని చేయించారు. ప్రధానంగా ఎమ్మెల్సీ బాధ్యతలతో పాటు..వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకునిగా, నెల్లూరు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షునిగా, నెల్లూరు నగర నియోజకవర్గ అబ్జర్వర్‌గా, ప్రభుత్వ ఉపాధ్యాయ విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా, ప్రస్తుతం నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జిగా ఇలా చంద్రశేఖర్ రెడ్డి మీద ఉన్న అపార నమ్మకంతో జగన్ మోహన్ రెడ్డి అనేక బాధ్యతలు అప్పగిస్తున్నప్పటికీ పార్టీ అవసరాల దృష్ట్యా అన్నింటినీ ఓర్పుగా చంద్ర శేఖర్ రెడ్డి నిర్వర్తిస్తున్నారు. పార్టీ కష్ట కాలం లో ఉన్నప్పుడు జగన్ మోహన్ రెడ్డికి అండగా నిలబడి పని చేస్తున్న చంద్ర శేఖర్‌రెడ్డిని అందరూ అభినందించడం విశేషం

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com